



# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆదివారం 25-06-2023 సంపుటి : 04 సంచిక : 260 పేజీలు : 8 వెల : రూ 3-00

# అమెరికా టూర్ ప్రత్యేకమైనది



హైదరాబాద్, జూన్ 24, మూడు రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తిచేసుకున్న ప్రధాని మోదీ.. ఇవాళ ఈజిప్ట్‌కు పయనమయ్యారు. అక్కడ ప్రధాని మోడీ రెండు రోజులపాటు పర్యటిస్తారు. మోదీ రాక కోసం ఈజిప్ట్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఫతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దాదాపుగా మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. ఈజిప్ట్ చేరుకున్న తర్వాత ప్రధాని మోదీ అక్కడి నాయకులు, ప్రవాస భారతీయులతో వరుసగా భేటీ కానున్నారు. దాదాపు అరగంటపాటు అల్-హకీమ్ మసీదులో గడపనున్నారు. తన ఈజిప్ట్ పర్యటన సందర్భంగా, ప్రధాని మోదీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఈజిప్ట్ కోసం అత్యున్నత త్యాగం చేసిన భారతీయ సైనికులకు నివాళులు అర్పించేందుకు హెలియోపోలిస్ వార్ గ్రేవ్ స్మశానవాటికను కూడా సందర్శించనున్నారు. ముఖ్యంగా, ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి ఆహ్వానం మేరకు ఖఓ మోడీ ఈజిప్ట్ సందర్శిస్తున్నారు.అయితే.. ఈజిప్ట పర్యటనకు ముందు.. అమెరికా పర్యటన విజయవంతంపై ప్రధాని మోడీ కీలక వీడియోను పంచుకున్నారు. "చాలా ప్రత్యేకమైన అమెరికా పర్యటనను ముగించాను.. అక్కడ నేను భారతదేశం-జూం స్నేహానికి ఊపందుకునే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు.. ప్రముఖులతో పలు సమావేశాల్లో పాల్గొన్నారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించడానికి.. మంచి ప్రదేశంగా మార్చడానికి మన దేశాలు కలిసి పనిచేస్తాయి" ప్రధాన మంత్రి అని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, అంతకముందు వాషింగ్టన్‌లోని రీగన్ సెంటర్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. రీగన్ సెంటర్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి విదేశీ భారతీయులు ఘనస్వాగతం పలికారు..ఆ ఆడిటోరియం మొత్తం భారత్ మాతాకీ జై నినాదాలతో మారుమోగింది. దీని తర్వాత ప్రముఖ సింగర్ మేరీ మిల్బెన్ భారతదేశ జాతీయ గీతాన్ని ఆలపించారు. 'భారతదేశ అభివృద్ధిలో ఎన్నారైల పాత్ర' అనే అంశంపై ఎన్నారైలను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మీరు ఈ హాలులో భారతదేశం మూర్తి చిత్రాన్ని రూపొందించారన్నారు. అమెరికాలో 'మినీ ఇండియా'పుట్టుకొచ్చిందనీ, ఇక్కడ'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' చిత్రాన్ని ప్రదర్శించినందుకు మీ అందరినీ అభినందిస్తున్నానన్నారు మోదీ. ఈ కొత్త ప్రయాణం మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ కోసం గొప్ప సహకారమన్నారు.

# అధికారంలోకి రాగానే శాంతిభద్రతలకు పెద్దపీట

### రాష్ట్రంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగాయి
### గంజాయి మాఫియాలో రాష్ట్రం నెంబర్ వన్‌లో ఉంది
### నెల్లూరు జిల్లా యువగళం పాదయాత్రలో లోకేశ్



నెల్లూరు,జూన్24 : రాష్ట్ర ంలో శాంతిభద్రతలు క్షీణించాయని, టిడిపి అధికారంలోకి రాగానే వాటిని సరిచేస్తామని టిడిపి నేత లోకేష్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఒక్క నిమిషంలో లా అండ్ ఆర్డర్ సెట్ రైట్ చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ తమ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. వైసీపీ నేతలపై వైసీపీ నేతలే దాడులు చేసుకునే విచిత్రమైన పరిస్థితి నెలకొందన్నారు. దాడులు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు, గంజాయి మాఫియాలో నెంబర్ వన్‌లో ఉన్నామని లోకేష్ పేర్కొన్నారు. వీటిని కఠినంగా అణచివేస్తామని అన్నారు. టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో కొనసాగుతోంది. ప్రస్తుతం నూళ్ళూ రుపేట నియోజకవర్గంలో పాద యాత్ర చేస్తున్న లోకేష్ వజ్జావారి పాలెం క్యాంపు సైటులో చర్చి ఫాస్టర్లతో ముఖాముఖి నిర్వహిం చారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. 2014లో రాష్ట్ర విభజన ఏపీ ప్రజల కోరికకాదని... కట్టుబట్టలతో బయటకి గెంటేశారని అన్నారు. కులమతాలకు అతీతంగా చంద్రబాబు పాలన సాగించారని తెలిపారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన మొదలైనా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పరిపాలించా రని గుర్తుచేశారు.జగన్ ప్రభుత్వంలో చర్చిలపైనా దాడులు జరిగాయ న్నారు. పెళ్లికానుక, పండుగ కానుకలు ఎత్తేశారని మండిపడ్డారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. . గతంలో తాము చేసిన కార్యక్రమాలు ప్రజలకు చెప్పుకోలేకపోయామని.. అందుకే ఓడిపోయామన్నారు. టీడీపీ హయాంలో అనేక స్కీమ్‌లు తెచ్చామని.. ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య ఎత్తేశారని... పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని లోకేష్ అన్నారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుబాటులోకి తెస్తామన్నారు. ఫాస్టర్లు అందరికీ బటన్ నొక్కితే ఐడీకార్డులు వచ్చేలా చూస్తామన్నారు. ఫాస్టర్లకి గౌరవవేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. మీరు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు... ప్రభుత్వమే మీ చుట్టూ తిరిగేలా చేస్తామమని యువనేత అన్నారు. చంద్రబాబు బరయల్ గ్రౌండ్స్‌కు రూ.52వేల కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. చర్చి నిర్మాణాలకు టీడీపీ సహాయం చేసిందని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం అన్ని కార్పోరేషన్లులానే క్రిష్టియన్ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆనం, లోకేశ్‌కు మాజీ మంత్రి అనిల్ కౌంటర్.. ఏమన్నారంటే



నెల్లూరు: టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌కు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పులకేశి చేసేది పాదయాత్ర కాదు.లోకేశ్.. రాష్ట్రంలో పాదయాత్ర తర్వాత చేయొచ్చు కానీ.. నువ్వు గతంలో పోటీ చేసిన మందలగిరిలో మందు గెలువు అంటూ కామెంట్స్ చేశారు.కాగా, అనిల్ కుమార్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేశ్‌కు సరిగ్గా మాట్లాడటం కూడా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టలపై చర్చకు నేను సిద్ధం. లోకేశ్‌కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి. చంద్రబాబు హయాంలో సాగునీటి ప్రాజెక్టలను పట్టించుకోలేదు. సోమశిల హైలెవల్ కెనాల్‌ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పనులు స్టార్ట్ చేశాం.టీడీపీ హయాంలో రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. లోకేశ్.. రాష్ట్రంలో పాదయాత్ర తర్వాత చేయొచ్చు కానీ.. నువ్వు గతంలో పోటీ చేసిన మందలగిరిలో మందు గెలువు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వంచన చేరే చరిత్ర ఆనం రామనారాయణది. అవినీతి చేసిన ఆనంను పక్కన పెట్టుకుని లోకేశ్ అవినీతి గురించి మాట్లాడుతున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి ఎక్కడ పోటీ చేసినా ఓటమి తప్పదు. పార్టీలో ఉన్న కలుపు మొక్కలను మేమే పీకి పక్కడ పడేశాం.ఇదిలా ఉండగా.. అంతకుముందు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ.. లోకేశ్ పాదయాత్ర వల్ల టీడీపీకే నష్టం. ఎవరెన్ని పాదయాత్రలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. లోకేశ్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్. జనాలు లేక లోకేశ్ పాదయాత్ర వెలవెలబోతోంది అంటూ కామెంట్స్ చేశారు.

## రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులుంటే.. పెట్టుబడులు పెట్టడానికి ఎవరొస్తారు?: శ్రీనివాసులు రెడ్డి

కడప: సీఎం జగన్ సొంత జిల్లాలోనే శాంతిభద్రతలు కరవయ్యాయని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. సీఎం సొంత జిల్లాలో పట్టపగలు నడిరోడ్డుపై హత్య జరగడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో భూదందాలు, ఇసుక అక్రమ తరలింపు యథేచ్ఛగా జరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా పాలనపై విమర్శలు గుప్పించారు."రాష్ట్రంలో ఇలాంటి దారుణ పరిస్థితులుంటే.. పెట్టుబడులు పెట్టడానికి ఎవరొస్తారు? వైకాపాలో ఎవరికి వారే హత్యలు చేసుకుంటూ నెపం తెదేపాపై తోసేస్తున్నారు. భూదాహం ఎక్కువై.. ఆధిపత్య పోరులో భాగంగా జరిగిందే శ్రీనివాసుల రెడ్డి హత్య. నారా లోకేశ్ పర్యటనకు వైకాపా నేత శ్రీనివాసులరెడ్డి హత్యకు ఏం సంబంధం? లోకేశ్ పాదయాత్ర తర్వాతే.. ఈ హత్య జరిగిందని స్వయానా సీఎం మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి అనడం సిగ్గుచేటు.

# పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా జై శంకర్ కీలక ప్రకటన



దిల్లీ: పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కీలక ప్రకటన చేశారు.త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం (పీఎస్‌పీ-2.0) ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు, ఈ-పాస్‌పోర్ట్‌లను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలుకల్పిస్తామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్ట్, సంబంధిత సేవలను సకాలంలో, విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు, విదేశాల్లో పాస్‌పోర్టులు జారీ చేస్తున్న అధికారులకు జై శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్‌పీ) వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఇ (ఈజ్ ఆఫ్ లివింగ్)ను పెంపొందించాలన్న ప్రధాని మోదీ ఆలోచనకు అనుగు ణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతు న్నాం. ఇ అంటే.. డిజిటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్టు సేవలు అందించడం. ం అంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. ూ అంటే.. ఈ-పాస్‌పోర్టు లను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. ఇ అంటే.. మెరుగైన డేటా భద్రత" అని జై శంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగశాఖ అధికారప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జై శంకర్ మాటలను తూచతప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేం దుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు.కొవిడ్ వ్యాప్తి తర్వాత భారత్‌లో పాస్‌పోర్టులకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవ డంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. 2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్టులను జారీ చేసినట్లు చెప్పిన ఆయన.. 2021తో పోల్చుకుంటే వీటి సంఖ్య 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'డిజిటల్ ఇండియా'ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం (పీఎస్‌పీ) దోహదం చేసిందని జై శంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. పోలీస్ యాప్, ఆతిణతిఒనీఞ-నివతీతో పీఎస్‌పీని అనుసంధానం చేయడంతో పాటు, 'ఎక్కడి నుంచైనా పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోండి' లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పీఎస్‌పీ తన పాత్ర పోషించింది" అని జై శంకర్ పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉంటే.. ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.

# చంద్రబాబుతో పొత్తుంటుందని మేము చెప్పామా?



### అమిత్‌షాతో భేటీ తరవాత చంద్రబాబు చెప్పాడా
### మేము వైసిపికి వ్యతిరేకమని వేరుగా చెప్పాలా
### టీడీపీ, బీజేపీ పొత్తు వార్తలపై బీజేపీ అధ్యక్షులు సోమువీర్రాజు

విజయవాడ,జూన్24: అమిత్‌షాతో బాబు కలిసినంత మాత్రాన పొత్తులు ఉన్నట్టుగా ఊహించుకుంటే ఎలా అని టీడీపీ, బీజేపీ పొత్తుకు సంబంధించి వస్తున్న వార్తలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ చీఫ్ చంద్రబాబుతో కలిసి బీజేపీ పొత్తుతో వెళుతుందని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమిత్ షాతో చంద్రబాబు కలిసినంత మాత్రాన ఎవరిష్టం వచ్చినట్లు వారు ఊహించుకుంటే .. తామెలా చెబుతామని అడిగారు. అమిత్ షాతో భేటీ తరవాత చంద్రబాబు ఎక్కడా ఆ అంశంపై మాట్లాడలేదని తెలిపారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై బీజేపీ పార్టీ ముఖ్య నేతలు విమర్శలు చేశారని... ఈ పరిణామాలను ఎలా అయినా ఎవరికి వారు అన్వయించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మీరు అడగటం సహజం.. నేను చెప్పడం ధర్మమని తెలిపారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనేది తన ఆకాంక్ష అన్నారు. ప్రధాని మోడీచేసిన అభివృద్ధి, సంక్షేమం అందరికీ కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని.. చూపాలని అడుగుతున్నామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , కాపు ఉద్యమ నేత ముద్రగడలు ఇద్దరూ రాజకీయాల్లో ఉన్నారని... ప్రజా జీవితంలో ఉన్నారని తెలిపారు. వారిద్దరి మధ్య వివాదం... కులపరంగా చూడకూడదని.. కేవలం రాజకీయంగా మాత్రమే చూడాలనేది తన అభిప్రాయంగా సోమువీర్రాజు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీతో పొత్తు వ్యవహారం హాట్ టాపిక్ గానే ఉంటంది. ఎక్కడుకు వెళ్లినా ఏపీ బీజేపీ నేతలకు ఈ ప్రశ్న మాత్రం మీడియా నుంచి వస్తుంది. కానీ వారికి కూడా సమాధానం తెలియదు. చంద్రబాబు మా పార్టీ పెద్దలను కలిశారు... ఏపీకి అమిత్ షా, నడ్డా వచ్చి వైసీపీని విమర్శించారు...మేమూ వైసీపీ ఒకటి కాదని చెప్పారని సోము వీర్రాజు గుర్తు చేశారు. తర్వాత ఏంటనేది మనం ఆలోచించుకుంటున్నామని సోము వీర్రాజు నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. జగన్ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా విమర్శలు చేశారని.. మరి చర్యలెప్పుడు తీసుకుంటారని చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు ప్రశ్నిస్తున్న అంశంపై సోము వీర్రాజు ఘాటుగా స్పందించారు. చంద్రబాబు, అచ్చెన్నపై తన వ్యాఖ్యలను విమర్శలుగానో..వ్యతిరేకంగానో చూడొద్దన్న వీర్రాజు దీనిపైనా సోము వీర్రాజు స్పందించారు. వారు బీజేపీని ప్రశ్నిస్తూ.. అలా మాట్లాడినందువల్ల తాము స్పందించాల్సి వచ్చింద న్నారు. తన మాటలను వ్యతిరేకంగానో అనుకూలంగానో చూడాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్లనే ఏపీకి నష్టం జరుగుతుందని సోము వీర్రాజు చెప్పుకొచ్చారు. సోము వీర్రాజుతో పాటు పలువురు బీజేపీ నేతలు .. అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అయితే జగన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే సోము వీర్రాజుకు ఎందుకు కోపమని ప్రశ్నించారు. దీనిపై సోము వీర్రాజు.. తన వ్యాఖ్యలను వ్యతిరేకంగానో అనుకూలంగానో చూడవద్దంటున్నారు. వైసీపీతో తాము ఎప్పుడూ దగ్గరగా లేమని వీర్రాజు స్పష్టం చేశారు. తాము ఏదో ఓ పార్టీకి దగ్గరగా ఉన్నామని చెప్పేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని బీజేపీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. కొద్ది రోజుల కిందట చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి అమిత్ షా, జేపీ నడ్డాలను కలిశారు. అయితే ఆ సమావేశంపై రాష్ట్ర బీజేపీ నేతలకు ఎలాంటి సమాచారంలేదు. అసలు ఆ సమావేశం పొత్తుల గురించేనా అన్నది కూడా తెలియదు. అయితే ఆ తర్వాత రాష్ట్రానికి వచ్చిన బీజేపీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా ఇద్దరూ వైసీపీని విమర్శించడంతో పొత్తులపై చర్చలు ప్రారంభమయ్యాయి.

# సంపాదకీయం

ఆదివారం 25-06-2023

## నితీష్ కుమారే ప్రత్యామ్నాయమా

బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యాదవ్ పలు రాష్ట్రాల్లో పర్యటించారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో భేటీ అయ్యారు. 2024 ఎన్నికల్లో బీజేపీకి ఎదురు నిలబడేందుకు కలిసి రావాలని కోరారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో పాటు తమిళనాడు సీఎం స్టాలిన్‌ని కలిశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోనూ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే బిహార్‌లోని పట్నాలో విపక్షాల ఐక్యతా సమావేశాన్ని నిర్వహించారు. జేడీయూ, ఆర్‌జేడీతో పాటు దాదాపు 15 పార్టీల కీలక నేతలు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలోని కీలక నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. 2024 ఎన్నికల వ్యూహాలు రెడీ చేసే బాధ్యతను నితీష్ కుమార్‌కే ఇచ్చినట్టు తెలుస్తోంది. మొత్తంగా ప్రతిపక్ష పార్టీలన్నింటికీ ఆయనే కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఈ భేటీలో మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, శరద్ పవార్ పాల్గొన్నారు. అయితే...ఇంత కీలక సమావేశంలో ప్రముఖ నేతలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. బీజేపీపై యుద్ధం ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కాలేదు. అటు బీఎస్‌పీ అధినేత మాయావతి, ఏఐఎంఐఎం లీడర్ అసదుద్దీన్ ఒవైసీ కూడా రాలేదు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్ఎస్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. విపక్షాలు యునిటీగా పోరాటం చేయాలని నితీష్ కుమార్ భావిస్తున్నా...కొన్ని పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తుతున్నాయి. వాటిని తీర్చేందుకు నితీష్ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. భేటీ జరిగే ముందు కూడా ఆప్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడిచింది. కేంద్రం ఢిల్లీలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌పై ఈ రెండు పార్టీలు తలోవాదన వినిపించాయి. ఈ ఆర్డినెన్స్ విషయంలో బీజేపీతో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆప్ ఆరోపిస్తోంది. అటు కాంగ్రెస్ మాత్రం ఈ ఆరోపణల్ని కొట్టి పారేస్తోంది. ఒక్క ఆప్ మాత్రమే కాదు. టీఎంసి కూడా కాంగ్రెస్‌ని టార్గెట్ చేసింది. పంచాయత్ ఎన్నికల్లో చెలరేగిన హింసకు కాంగ్రెస్ కారణమని ఆరోపించింది. పంజాబ్‌లో ఆప్ వర్సెస్ కాంగ్రెస్ పోరు నడుస్తోంది. కేరళలో లెఫ్ట్ వర్సెస్ కాంగ్రెస్ ఫైట్ నెలకొంది. ఎలా చూసినా...విపక్షాల మధ్య మైత్రి కుదరడం లేదు. అన్ని పార్టీలు ఏకమై కచ్చితంగా బీజేపీతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయని రాహుల్ గాంధీ ప్రకటించారు. అటు ఖర్గే కూడా ఇదే ప్రకటన చేశారు. విపక్షాలను ఒక్కటి చేయడంలో రాహుల్ కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు. బిహార్‌లో గెలిస్తే దేశాన్ని గెలిచినట్టే అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఖర్గే. పార్టీలతో చిన్న చిన్న విభేదాలున్నప్పటికీ బీజేపీపై పోరాటం చేసేందుకు అందరూ ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. 2024 ఏప్రిల్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఓడించేందుకు దేశంలోని అన్ని బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడమే ఈ సమావేశం ఉద్దేశం. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సహా మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, తేజస్వీ యాదవ్, స్టాలిన్, అఖిలేష్ యాదవ్ తదితర ప్రాంతీయ పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అధినేతలు, సీఎంలు ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు ధ్రువీకరించారు. అయితే ఈ కీలక సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఏ ప్రాంతీయ పార్టీలు పాల్గొనడం లేదు. ఏపీ, టీఎస్‌లో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధికార పార్టీ అయితే, టీడీపీ ప్రధాన ప్రతిపక్షం. తెలంగాణలో అధికార పార్టీ టీఆర్ఎస్. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపైనా, గత టీడీపీ ప్రభుత్వంపైనా అవినీతి, దుష్పరిపాలన ఆరోపణలు చేస్తూ బీజేపీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు వైఎస్సార్‌సీపీ, టీడీపీలను టార్గెట్ చేస్తున్నప్పటికీ ఏపీలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెండూ కూడా బీజేపీతో స్నేహ బంధాన్ని కొనసాగించాలని భావిస్తున్నాయి. మరోవైపు హుజూరాబాద్ ఉపఎన్నిక ముగిసిన తర్వాత రెండేళ్ల క్రితం టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటించారు. అయితే ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన కూతురు కవిత పేరు బయటకు రావడంతో కేసీఆర్ ఒక్కసారిగా బీజేపీపై మౌనం వహించారు. ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ కాంగ్రెస్ పై విరుచుకుపడటం మొదలు పెట్టారు. ఈ పరిస్థితుల్లో పాట్నా సమావేశానికి దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలలో ఏ ఒక్కటీ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించకపోవడంతో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌ల ఆగ్రహానికి గురికాకుండా తమ తమ రాష్ట్రాలకే పరిమితమయ్యేందుకు మొగ్గుచూపుతున్నారు. నితీష్ కుమార్ విషయానికొస్తే...ఆయన 2024 ఎన్నికల్లో ప్రధాని రేసులో ఉంటారన్న ప్రచారమూ జరుగుతోంది. దీనిపై ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన అయితే రాలేదు.

## రెండవ దశలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయండి



నంద్యాల మా ప్రతినిధి జూన్ 24 విభారె న్యూస్ :-జిల్లాలో రెండవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సిఎస్ కార్యాలయం నుంచి స్పెషల్ సిఎస్, సీసీఎల్‌ఏ సాయి ప్రసాద్ మరియు వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రెండవ దశ భూహక్కు మరియు రీ సర్వే, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిలలో రెండవ దశ రీ సర్వే పకడ్బందీగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన దశల వారి ప్రక్రియలను ఆయా కాలపరిమితిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్ లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ లో భాగంగా రెవిన్యూ రికార్డ్స్ మేరకు ప్రభుత్వ భూములను, ఎంజాయ్ మెంట్ మేరకు పట్టా ల్యాండ్ భూములను పక్కగా రీ సర్వే చేయాలన్నారు. మొదటి దశ రీసర్వేలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని రెండవ దశను పటిష్టంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వేలో భాగంగా ల్యాండ్ కన్వర్షన్, ఆధార్ సీడింగ్, ఫోటోలు మిస్ మ్యాచ్ అంశాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో హద్దురాళ్లు నాటే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాణ పనులు ఆగస్టు మాసాంతం లోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ ద్వారా మెటీరియల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, అర్హత ఉండి ఇంకా అందని ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకొని సచివాలయం వద్ద సంబంధిత అంశంపై టోకెన్ వచ్చేలా ఏర్పాటుచేసి ప్రజలకు పథకాల లబ్ది అందేలా కృషి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులందరూ సమన్వయంగా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఎడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగుతున్న ఫ్యాప్టో కార్యాచరణను విజయవంతం చేయండి.




కర్నూలు జూన్ 24 విభారె న్యూస్.ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పై ఫ్యాప్టో ఉద్యమ కార్యాచరణ చేపట్టింది.దానిలో భాగంగా నేడు ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ యందు కర్నూలు ఉమ్మడి జిల్లా విద్యా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఫ్యాప్టో) చే రూపొందించబడిన కార్యాచరణ కరపత్రం నేటి మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసంత నగర్ యందు రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ ప్రకాష్ రావు, పాఠశాల సిబ్బంది ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లడుతూ అధికారం లోకి వచ్చిన వారం లోగా సి పి ఎస్ రద్దు చేస్తాం అని చెప్పి నాలుగు సంవత్సర కాలం పూర్తి అయిన తరువాత జి పి ఎస్ ను బలవంతాన రుద్దాలని ప్రయత్నం చేస్తున్నారు. ఫ్యాప్టో ఎట్టి పరిస్థితుల్లోనూ దీనికి అంగీకరించదు.ఇచ్చిన మాట ప్రకారం ఓ పి యస్ ను అమలు లోకి తెవలసిందే.గతంలో పి అర్ సి సమయంలో ఉద్యమాన్ని ప్రారంభించిన ఫ్యాప్టో ఉద్యమ పగ్గాలు జె ఏ సి లకు అప్పగించింది. ఇప్పుడు మాత్రం ఎట్టి పరిస్థతుల్లోనైనా ఉద్యమ కార్యాచరణ ను ఫ్యాప్టో అమలు చేస్తుంది. కలసి వచ్చే ఏ ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం ను అయిన కలుపుకొని ముందుకు వెళుతుంది. ఫ్యాప్టో పై రాష్ట్రం లో ఉపాధ్యాయ, ఉద్యోగుల కు నమ్మకం వుంది,ఆ నమ్మకం ను ఫ్యాప్టో నిలబెట్టుకుంటూ ముందుకు వెళుతుంది. కావున 25 వ తేది జరగబోయే విద్యా సదస్సు కు కర్నూలు, నంద్యాల జిల్లా ల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయ మిత్రులు హాజరు అయి మన శక్తి ని మరియు మనలో ఐక్యతను ప్రభుత్వం నకు చూపవలసిన అవసరం వుంది అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్, రాష్ట్ర ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు,ప్రసాద్, వెంకట రమణ గుప్త, మస్తాన్ వలీ, శ్రీనాథ్, దత్తాత్రేయ, రాజ్య లక్ష్మి, లత మరియు ఇతర సిబ్బంది పాల్గొనటం జరిగినది.

## దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు

న్యూఢిల్లీ, జూన్ 24, (న్యూస్ పల్స్)త్వరలోనే దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు అమల్లోకి రాబోతున్నాయి. వీటి ప్రకారం పగటి పూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం మేర తగ్గనుంచగా.. రాత్రిపూట 20 శాతం మేర విద్యుత్ ఛార్జీలు పెరగనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. విద్యుత్ వినియోగాన్ని సమతౌల్యం చేయడానికి వాడుక సమయాన్ని పీక్ అవర్స్, టైమ్ ఆఫ్ డే గా విభజిస్తారు. టైమ్ ఆఫ్ డేలో వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి ఆ సమయంలో వాడే విద్యుత్తుకు తక్కువ రుసుం వసూలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఎలాంటి వినియోగదారులకు ఎప్పటి నుంచి ఈ నిబంధనను వర్తింపజేయాలో ఇందులో పూర్తిగా వివరించింది. పది కిలో వాట్లకు మించి డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. వ్యవసాయ దారులు మినహా ఇతర వినియోగదారుల అందరికీ ఈ నిబంధనను 2025 ఏప్రిల్ 1వ తేదీలోపు వర్తింపజేయాలని పేర్కొంది. ఏడాది తర్వాత వ్యవసాయ రంగం మినహా, మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు ఈ నియమాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించింది. సౌర విద్యుత్ చౌకని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే పగటి సమయాల్లో విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. తద్వారా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. సౌర శక్తి అందుబాటులో లేని రాత్రి సమయాల్లో థర్మల్, హైడ్రో, గ్యాస్ ఆధారిత ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి కంటే వాటి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈక్రమంలోనే రాత్రి వేళ విద్యుత్ ఛార్జీలను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. 2030 నాటికి శిలజాయేతర ఇధనాల శక్తి సామర్థ్యాన్ని 35 శాతం చేరేందుకు ఈ విధఆనం సహాయ పడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. అలాగే 2070 నాటికి సున్నా ఉద్గారాల లక్ష్యానికి అనుగుణంగా ఈ దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ విధానం వల్ల సోలార్ విద్యుత్ వ్యవస్థ ఉన్న వినియోగదారులకు మేలు జరగనుంది. అలాగే పగటి పూట వినియోగించే విద్యుత్ కు తక్కువ ఛార్జీలు, రాత్రి వేళ వినియోగించే లైట్లు, ఫ్యానులు, ఏసీలు వంటి వాటికి ఎక్కువ విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాల్లో స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. వినియోగదారులు విద్యుత్ వాడకం, తమ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ను రోజువారీగా మొబైల్ ఫోన్లలో చెక్ చేసుకునే వీలును కల్పించేందుకు కేంద్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.. టిజి భరత్





కర్నూలు, జూన్ 24విభారె న్యూస్ :ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 12వ వార్డు పరిధిలోని బాపూజీ నగర్లోని టీజీవి కల్యాణ మండపంలో శాంతిరామ్ హాస్పిటల్ సౌజన్యంతో కె.జె గంగాధర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని టిజి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేల రూపాయలు ఖర్చుపెట్టి వైద్య పరీక్షలు చేపించుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోకుండా ఎక్కడైతే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటారో వాటిని సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే ముందుగా తెలుసుకొని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. మనిషి జీవితంలో కళ్ళు ఎంతో ముఖ్యమని.. కంటి పరీక్షను చేపించుకోవడం వల్ల మనిషిలోని ఇతర రోగాలు సైతం బయటపడే అత్యాధునిక టెక్నాలజీ వచ్చిందన్నారు. ఇక కర్నూలు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని తాము కూడా టీజీవి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. కరోనా వ్యాధి వచ్చిన తర్వాత పెరిగిపోయిన గుండె జబ్బులను దృష్టిలో పెట్టుకొని ఇవి చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన ప్రాంతాల్లో కళ్ల అద్దాలు కావలసిన వారికి తమ టీజీవి సంస్థల తరుపున ఉచితంగా అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఈశ్వర్ రావు, చిన్న పెంచలయ్య, ఆనంతయ్య, మాధవరాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గగ్గోలు పెట్టిస్తున్న ధరలు

### కూరగాయల కొనుగోలుకు ప్రజలు అవస్థలు



నంద్యాల మా ప్రతినిధి జూన్ 24 విభారె న్యూస్ :-ప్రస్తుతం కూరగాయల ధరలు. టమాట40. వంకాయలు 50. బెండ 30. పచ్చి మిరప 90. కాకర 40. బీర 40. క్యాబేజ్ 20. క్యారెట్ 40. దొండ 20. టమాట ధర వింటే మాట పెగలటం లేదు. బీర భార మైంది. పచ్చి మిరప ధరే మంట పుట్టిస్తోంది. ఎండల దెబ్బకు బెండ కొండెక్కింది. పట్టణంలో కొద్ది రోజుల నుంచి క్యాబేజి కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. వినియోగదారులు మార్కెట్ లో కాకుండా బయట కొనుగోలు చేయాలంటే భయపడుతున్నారు. సామాన్యుడికి పెరిగిన ధరలు అదనపు భారంగా మారాయి. వేసవి అధిక ఉష్ణోగ్రతలతో పంట దిగు బడులు తగ్గి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఎగుమతులు అమాంతం క్షీణించటంతో ఈ సమస్య ఎదురైందని . ప్రకృతి పరమైన ఇబ్బందులతో తరుచూ ఈ సమస్య ఎదురవుతోందని, శాశ్వత పరిష్కారం చూపితేనే కొనుగోలు దారులకు మేలని మార్కెట్ కమిటీ మెంబర్ కూరగాయలు ప్రసాద్ అంటున్నారు.

## ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశం





ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్24 విభారె న్యూస్:-ఆళ్లగడ్డ పట్టణంలో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టౌన్ సి.ఐ రమేష్ బాబు సూచించారు. శనివారం సాయంత్రం ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సందర్భంగా సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ బక్రీద్ తొలి ఏకాదశి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలందరు పోలీస్ శాఖతో సహకరించాలని సిఐ రమేష్ బాబు పేర్కొన్నారు.ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టి.వినోద్ కుమార్, అమీర్ భాష,పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్, ముస్లిం మత పెద్దలు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పుతిన్‌పై తిరగబడ్డ వాగ్నర్ ప్రైవేట్ మిలిటరీ



మాస్కో: రష్యాలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇన్నాళ్లూ పుతిన్‌కు అండగా ఉన్న వాగ్నర్ ప్రైవేటు మిలిటరీ గ్రూపుఇప్పుడు తిరగబడింది. రష్యా సైన్యం, వాగ్నర్ మెర్సినరీ దళాల మధ్య అంతర్ యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి రష్యా అంతటా సెక్యూర్టీని పెంచేశారు. ఇంటర్నెట్‌ను కొన్ని ప్రాంతాలకే పరిమితం చేశారు. మాస్కో వీధుల్లో మిలిటరీ ట్రక్కులు పహారా కాస్తున్నాయి.శనివారం తెల్లవారుజామున రష్యా నగరమైన రోస్టోవ్ ఆన్ డాన్ నగరంలోకి వాగ్నర్ దళాలు ఎంటర్ అయినట్లు తెలుస్తోంది. ఓ ప్రభుత్వ బిల్డింగ్‌ను ఆర్మీ దుస్తుల్లో ఉన్న వ్యక్తులు చుట్టుముట్టినట్లు ఓ వీడియో వైరల్ అవుతోంది. రెండు ట్యాంక్‌లు ఆ బిల్డింగ్‌ను టార్గెట్ చేసే రీతిలో ఉన్నాయి. ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఉన్న ఆ నగర ప్రజలకు హెచ్చరికలు కూడా చేశారు. శాంతియుతంగా ఉండాలని సంకేతాలు పంపారు.వాగ్నర్ మిలిటరీ అధినేత యవజెని ప్రిగోజిన్.. రష్యా అధ్యక్షుడిపై తిరుగుబాటు ప్రకటించినట్లు తెలుస్తోంది. రష్యా ఆర్మీకి వ్యతిరేకంగా అతను దాడులకు దిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌లో సైనిక తిరుగుబాటుకు ప్రిగోజిన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రిగోజిన్‌ను అరెస్టు చేయాలని క్రెమ్లిన్ ఆదేశాలు జారీ చేసింది. సైనిక తిరుగుబాటు కారణంపై విచారణ చేపట్టనున్నారు.సైనిక తిరుగుబాటు జరుగుతున్న నేపథ్యంలో రష్యా ప్రభుత్వం ఆపరేషన్ ఫోర్ట్రెస్‌ను చేపట్టింది. నగరాలను, ప్రభుత్వ బిల్డింగ్‌లను కాపాడుకోవాలని రష్యా చూస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన రష్యాకు వాగ్నర్ దళాలు చాన్నాళ్లూ చేయూతను అందించాయి.

## వుహాన్ ల్యాబ్‌లో కోవిడ్ ఆనవాళ్లు లేవు : అమెరికా ఇంటెలిజెన్స్




న్యూయార్క్: కోవిడ్19 ఆనవాళ్లకు చెందిన కొత్త రిపోర్టును అమెరికా ఇంటెలిజెన్స్ రిలీజ్ చేసింది. చైనాలోని వుహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచి ఆ వైరస్ పాకినట్లు ఆధారాలు దొరకలేదని ఆ నివేదికలో తెలిపారు. మొత్తం నాలుగు పేజీల రిపోర్టును నేషనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసు డైరెక్టర్ శుక్రవారం రిలీజ్ చేశారు. ల్యాబ్ నుంచి కోవిడ్ వైరస్ వ్యాప్తి అయిందన్న వాస్తవాలను కొట్టిపారేయలేమని, కానీ ఆ వైరస్ ఆనవాళ్లను మాత్రం గుర్తించలేకపోయినట్లు రిపోర్టులో తెలిపారు.సీఐఏ కానీ ఇతర ఏజెన్సీలు కానీ.. కోవిడ్ పుట్టుక గురించి పూర్తి వివరాలను సేకరించలేకపోయినట్లు ఓడీఎన్ఐ తెలిపింది. వుహాన్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో సమగ్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు రిపోర్టులో వెల్లడించారు. కానీ మహమ్మారికి చెందిన ఆధారాలు ఏవీ చిక్కలేదన్నారు. సార్స్ సీవోవీ-2 వైరస్‌కు చెందిన ఆనవాళ్లు ఏమీ లేనట్లు తెలిపారు.కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా ప్రబలిన తర్వాత ఆ వైరస్ పుట్టుక చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అమెరికాతో పాటు ఎన్నో దేశాలు ఆ వైరస్ జాడ గురించి ఆరా తీస్తూనే ఉన్నాయి.

## మణిపూర్‌లో ఆగని హింస : మంత్రి గోడౌన్‌కు నిప్పంటించిన ఆందోళనకారులు



ఇంఫాల్ : ఇరు వర్గాల ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మే 3 నుంచి భగ్గుమంటూనే ఉంది. కుకీ వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలతో నెలకొన్న ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఇంఫాల్ తూర్పు జిల్లాల్లోని చింగరేల్‌లో మణిపూర్ మంత్రి ఎల్ సుసింద్రో ప్రైవేట్ గోడౌన్‌కు కొందరు నిప్పంటించారు. శుక్రవారం రాత్రి ఆందోళనకారులు ఈ గోడౌన్‌కు నిప్పంటించడంతో ఇది పూర్తిగా దగ్ధమైందని పోలీసులు తెలిపారు. ఇదే జిల్లాలోని ఖురై ప్రాంతంలో మణిపూర్ ఆహార శాఖ మంత్రి నివాసానికి కొందరు నిప్పంఇంచే ప్రయత్నం చేశారు.సకాలంలో పోలీసులు వీరిని అడ్డగించడంతో వారి ప్రయత్నం విఫలమైంది. మంత్రి నివాసం నుంచి ఆందోళనకారులను చెద్దరగొట్టేందుకు పోలీసులు పలు మార్లు భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనల్లో ఎవరికి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో పోలీసులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలతో నిరాశ్రయులైన వారికి ఇండ్లను నిర్మించేందుకు అవసరమైన స్థలాలను మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ పరిశీలించిన కొద్దిసేపటికే మంత్రి గోడౌన్, నివాసంపై దాడులు జరగడం విశేషం.మణిపూర్‌లో అల్లర్లు, అలజడి నెలకొన్నప్పటి నుంచి రాష్ట్ర మంత్రి నెంచ కిపెన్ అధికార నివాసానికి జూన్ 14 కొందరు నిప్పంటించారు. మరుసటి రోజు కేంద్ర మంత్రి ఆర్‌కే రంజన్ సింగ్ నివాసంపై దాడిచేసిన దుండగలు ఆయన ఇంటిని దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. మణిపూర్‌లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ వంద మందికి పైగా మరణించగా, పెద్దసంఖ్యలో ఇండ్లు దగ్ధమయ్యాయి. తమకు ఎస్టీ హోదా కల్పించాలన్న మెయిటీ వర్గీయులు డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ మే 3న గిరిజన సంఘీభావ మార్చ్ జరిగినప్పటి నుంచి అల్లర్లు చెలరేగాయి.

## అయోధ్య రామయ్య కోసం బాహుబలి అగరబత్తి

అయోధ్య :రామమందిరం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మందిరాన్ని చూసేందుకు యావత్ ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. వచ్చే ఏడాది జనవరి చివరి కల్లా ఆ ఆలయంలోకి భక్తులను అనుమతించున్నట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. రామమందిరంలో విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది జనవరి 14 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం 25వ తేదీ నుంచి రాముడిని దర్శించుకోవడానికి భక్తులను అనుమతించనున్నారు.కాగా, పలువురు భక్తులు రాముడిపై తమకున్న భక్తిని చాటుకుంటున్నారు. వారికి తోచిన సాయం చేస్తున్నారు. డబ్బు, వస్తు రూపంలో కానుకలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా గుజరాత్ లోని వడోదరా నగర తర్సాలీ ప్రాంతానికి చెందిన కొందరు భక్తులు అయోధ్య రామమందిరం కోసం బాహుబలి అగరబత్తిని తయారు చేశారు. 108 అడుగుల పొడవు..




3403 కిలోల బరువున్న అగరబత్తిని తయారు చేసి శ్రీరాముడిపై తమ భక్తిని చాటుకున్నారు.విహాభాయ్ భర్వాడ్ నేతృత్వంలో ఈ అగరబత్తిని పంచద్రవ్యాలతో తయారు చేశారు. దీని తయారీలో 191 కిలోల ఆవునెయ్యి, 376 కిలోల గుగ్గిలం పొడి, 280 కిలోల బార్లీ, 280 కిలోల నువ్వులు, 376 కిలోల కొబ్బరిపొడి, 425 కిలోల పూర్ణాహుతి సామగ్రి, 1,475 కిలోల ఆవుపేడను వాడారు. ఈ బాహుబలి అగరబత్తి తయారీకి రెండు నెలల సమయం పట్టినట్లు విహాభాయ్ భర్వాడ్ తెలిపారు. ఇందుకోసం రూ.5 లక్షలు ఖర్చైనట్లు చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి ఈ బాహుబలి అగరబత్తిని అయోధ్యకు పంపాలని ప్లాన్ చేస్తున్నట్లు విహాభాయ్ వివరించారు.

## 36 ఏళ్లుగా కవల సోదరుడి పిండాన్ని మోసిన వ్యక్తి.. వైద్య శాస్త్రంలోనే అరుదైన ఘటన



మహారాష్ట్ర నాగ్‌పూర్ లో వైద్య శాస్త్రంలోనే అరుదైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. తనకు తెలియకుండానే తన కవల సోదరుడి పిండాన్ని 36 సంవత్సరాలపాటు కడుపులో మోశాడో వ్యక్తి. 1999లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను 'ది డైలీ స్టార్' పత్రిక తాజాగా తన కథనం ద్వారా వెల్లడించింది.నాగ్‌పూర్‌కు చెందిన సంజూ భగత్ 1963లో జన్మించారు. ఆయనకు 20 ఏళ్ల వయసు వచ్చేసరికి పొట్ట అసాధారణంగా పెరగడం ప్రారంభమైంది. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా సంజూ పొట్ట ఇలాగే ఉండటంతో.. అతన్ని ప్రెగ్నెంట్ మ్యాన్ అంటూ స్థానికులు హేళన చేసేవాళ్లు. అయితే అవేవీ పట్టించుకోలేదు సంజూ. రాను రాను పొట్ట మరింత ఉబ్బెత్తుగా మారి, శ్వాస తీసుకోవడం కష్టం కావడంతో 1999లో ముంబైలోని ఓ ఆసుపత్రికి వెళ్లాడు.అక్కడ సంజూను పరిశీలించిన వైద్యులు అతని కడుపులో కణతి ఉందని, శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. ఈ క్రమంలో ఆపరేషన్ సమయంలో పొట్టలో ఉన్నది చూశాకా వైద్యులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. సంజూ కడుపులోంచి మనిషి అవయవాలు ఒకటొకటిగా బయటకు రావడం మొదలు పెట్టాయి. 36 ఏళ్లుగా తన కవల సోదరుడి పిండం సంజూ భగత్ లో ఉన్నట్లు డాక్టర్ అజయ్ మెహతా తెలిపారు. దీన్ని వైద్య పరిభాషలో 'ఫీటస్ ఇన్ ఫీటు' (పిండంలో పిండం) అంటారని చెప్పారు. ఐదు లక్షల మందిలో ఒకరికి ఇలా జరిగే అవకాశం ఉందని డాక్టర్ మెహతా వివరించారు. కాగా, ప్రస్తుతం సంజూ భగత్ వయసు 60 ఏళ్లు.

## దేశద్రోహుల నుంచి దేశాన్ని రక్షించుకుంటాం : పుతిన్



మాస్కో : రష్యా సైన్యాధికారులపై వాగ్నర్ దళం తిరుగుబాటు ప్రకటించిన నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ప్రకటన చేశారు. అంతర్గత దేశ ద్రోహుల నుంచి దేశాన్ని రక్షించుకుంటామని ఆయన అన్నారు. సోదరుడే సోదరున్ని మోసం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. దేశ ద్రోహానికి పాల్పడుతూ సైనిక చర్యకు దిగుతున్న వ్యక్తుల్ని శిక్షిస్తామని పుతిన్ అన్నారు. శనివారం జాతిని ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో వాగ్నర్ దళాలకు హెచ్చరిక చేశారు. సైనిక తిరుగుబాటుకు ఉసిగొల్పిన వారిని అడ్డుకుంటామన్నారు. ఇలాంటి సమయంలో ఐక్యత కావాలని, బాధ్యత అవసరమన్నారు. కావాలని దేశద్రోహ పంథాలో నడిచేవారిని, ఉగ్రదాడులకు పాల్పడుతున్నవారిని తప్పకుండా శిక్షిస్తామని పుతిన్ తెలిపారు. అంతర్గత కుమ్ములాట చాలా ప్రమాదకరమైందని, దేశానికి సమస్యగా మారుతుందని, రష్యా ప్రజలకు ఇది ఎదురుదెబ్బ అవుతుందని, స్వదేశాన్ని కాపాడేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని, అటువంటి దేశద్రోహాలను కఠినంగా శిక్షిస్తామని పుతిన్ హెచ్చరిక చేశారు.ఉక్రెయిన్‌తో యుద్ధం సాగుతున్న దశలో వాగ్నర్ తిరుగుబాటు వెన్నుపోటే అవుతుందని పుతిన్ అన్నారు. మరోవైపు రోస్టోవ్, వోరోజిన్ నగరాల్లో వాగ్నర్ దళాలు ప్రభుత్వ బిల్డింగ్‌లను స్వాధీనం చేసుకున్నాయి. రక్షణ మంత్రి షోయుగును

## సాఫ్ట్‌వేర్ డెవలపర్ కొలువు పోవడంతో ర్యాపిడో డ్రైవర్‌గా మారిన టెకీ



న్యూఢిల్లీ : ఆర్థిక మందగమనంతో టెక్ దిగ్గజాల నుంచి స్టార్టప్‌ల వరకూ పలు కంపెనీలు ఎడాపెడా కొలువుల కోతకు తెగబడుతున్నాయి. మాస్ లేఆఫ్స్‌తో ఉన్న ఉద్యోగం ఊడటంతో పలువురు ఇతర ఉద్యోగాలు లభించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఇటీవల హెచ్‌సీఎల్ లేఆఫ్స్‌లో వేటుకు గురైన సాఫ్ట్‌వేర్ డెవలపర్ శ్రీనివాస్ రాపోలు ప్రస్తుతం ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తూ బతుకు బండి లాగిస్తున్నారు. హెచ్‌సీఎల్‌లో ఉద్యోగం పోయినందుకు శ్రీనివాస్ కలత చెందడం లేదు. ఈ సర్వీస్ ద్వారా మరో మెరుగైన జాబ్‌ను పొందుతానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బెంగళూర్ అంతటా తిరిగే అవకాశం రావడంతో పలువురితో ముచ్చటించే క్రమంలో జావా డెవలపర్ ఓపెనింగ్స్ గురించి తనకు తెలుస్తుందని చెబుతున్నారు. హెచ్‌సీఎల్‌లో కొలువు కోల్పోయిన అనంతరం ర్యాపిడో డ్రైవర్‌గా శ్రీనివాస్ కుదురుకున్నారు.ఓ రైడ్‌లో శ్రీనివాస్‌కు మరో టెకీ లవ్‌నీష్ ధిర్ పరిచయం కావడంతో ఆయన ఇంజనీర్ స్టోరీని ట్విట్టర్‌లో షేర్ చేసి అతడికి ఏవైనా ఉద్యోగావకాశాలు సూచించాలని పోస్ట్‌లోలవ్‌నీష్ రాసుకొచ్చారు. ఆసక్తి కలవారు రాపోలు సీవీని తీసుకుని అందుబాటులో ఉన్న జాబ్ రోల్స్ గురించి అతడికి సమాచారం అందించాలని తన ఫాలోయర్స్‌ను కోరారు. ఇది ట్వీట్ జిమ్మిక్కు కాదని, అంటూ మరో ట్వీట్‌లో రాపోలు శ్రీనివాస్ సీవీ లింక్‌ను షేర్ చేశారు.

## పదునెక్కుతున్న రాజకీయ పార్టీల వ్యూహాలు

హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల టైం దగ్గర పడుతున్నకొద్దీ రాజకీయ పార్టీల వ్యూహాలు పదునెక్కుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వీలైనన్ని ఎక్కువ సీట్లు దక్కించుకునే దిశగా పావులు కదుపుతున్నాయి ప్రధాన పార్టీలు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం జీహెచ్ఎంసీలో ఎక్కువ ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకోవాలని అడుగులు వేస్తున్నాయి. కీలకమైన ఈ లిమిట్స్‌లో మిగతా పార్టీల మాటెలా ఉన్నా? అధికార ఃఖీకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్న మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. గ్రేటర్ పరిధిలో అధికార పార్టీ ఎమ్మెల్యేలకు, కార్పొరేటర్లకు మధ్య గ్యాప్ రావడమే అందుకు కారణమని పార్టీ వర్గాలే అంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల టైంలో సమన్వయమే అసలు సమస్య అవుతుందన్న భయాలు పెరుగుతున్నాయి.2020లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో 55 డివిజన్లు గెలుచుకుంది గులాబీ పార్టీ. అప్పటి నుంచే పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు?కొంత మంది కార్పొరేటర్ లకు మధ్య గ్యాప్ వచ్చిందట. ఒక్కోచోట ఒక్కోరకమైన సమస్య ఉంది. కారణాలు ఏవైనా పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు వర్గాల అంతరంతో పార్టీలో అలజడి ఉందట. కొన్ని చోట్ల విబేధాలు బహిరంగగానే బయట పడితే?కొన్ని చోట్ల మాత్రం లోలోపల అసంతృప్తి పెరిగిపోతోందట. అంబర్ పేట,ఉప్పల్, ఖైరతాబాద్ , జూబ్లీహిల్స్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలకు ?కార్పొరేటర్లకు మధ్య బాగా గ్యాప్ ఉందన్న చర్చ జరుగుతోంది. అంబర్ పేట, ఉప్పల్ ,జూబ్లీ హిల్స్ నియోజక వర్గాల్లో విబేధాలు రోడ్డున పడ్డాయన్న వాదనలు ఉన్నాయి. కొన్ని చోట్ల ఏకంగా ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా అసమ్మతి కార్యకలాపాలు నిర్వహిస్తున్నరట కార్పొరేటర్లు.రాష్ట్రంలో అధికారం సాధించాలంటే? రాజధాని మీద పట్టు చాలా ముఖ్యమని గ్రహించిన గులాబీ నాయకత్వం ఈ అసమ్మతి వ్యవహారాలపై దృష్టి పెట్టిందట. అంతొద్దు? కాస్త తగ్గండని ఎగిరెగిరి పడుతున్న కార్పొరేటర్స్‌కు సీరియస్ వార్నింగే ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. మరి ఆ వార్నింగ్స్ పనిచేసి అసెంబ్లీ ఎన్నికల నాటికి అంతా సర్దుకుంటుందా? లేక కార్పొరేటర్లే ఎమ్మెల్యేలకు పక్కలో బల్లెంలా మారతారా అన్నది చూడాలి.

## సీనియర్ నేతల్లో ఆవేదన

నిజామాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ నేతలు తమకు గుర్తింపు లేదని తరచూ నిరసన గళం ఎత్తుతారు. ఒకవేళ గుర్తించి పదవులు ఇస్తే మరోలా స్పందిస్తారు. పార్టీలో కీలక పదవులన్నీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలకే ఇచ్చారని.. ఇతర జిల్లాల వారిని పక్కన పెట్టారని గాంధీభవన్ వర్గాల్లో పెద్ద చర్చే జరుగుతుంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌గౌడ్.. ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ.. కోశాధికారి సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. వీళ్లంతా నిజామాబాద్ జిల్లా నాయకులే. మహేష్‌గౌడ్ పూర్తిస్థాయిలో పార్టీ పనిలో ఉంటే.. మధుయాష్కీ తనదైన రీతిలో వెళ్తున్నారు. కోశాధికారిగా ఉన్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వైఖరే కాంగ్రెస్ నేతలకు మింగుడు పడటం లేదట.మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి ఏరికోరి పీసీసీ కోశాధికారిగా పదవి కట్టబెట్టింది. ఆయన మాత్రం ఇంత వరకు గాంధీభవన్ మెట్లు ఎక్కలేదు. కోశాధికారిగా బాధ్యతలు తీసుకోలేదు.

ఆ మధ్య గాంధీభవన్ ఇంఛార్జ్ కుమార్‌రావు దగ్గర లెక్కలు చూసుకుని వెళ్లారు తప్పితే.. మళ్లీ పత్తా లేరట. ఒకటి రెండుసార్లు పార్టీ సమావేశాలకు వచ్చినా.. సుదర్శన్‌రెడ్డి వచ్చారా? అవునా అని పార్టీ నేతలు ఆశ్చర్యపోయిన పరిస్థితి ఉందట. హైదరాబాద్ కేంద్రంగా జరిగే కాంగ్రెస్ కార్యక్రమాలనూ మాజీ మంత్రి పెద్దగా పట్టించుకోవడం లేదట. కేవలం బోధన్ నియోకజవర్గానికే పరిమితం అయ్యారు. రాహుల్ గాంధీని ఈడీ ప్రశ్నిస్తున్న సమయంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలియజేశాయి. హైదరాబాద్‌లోనూ లీడర్లు కదం తొక్కారు. పార్టీ పదవుల్లో ఉన్నవాళ్లూ.. సీనియర్లు రోడ్డెక్కి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నుంచి ఆదేశాలు వచ్చినా సుదర్శన్‌రెడ్డి ఆ నిరసనల్లో కనిపించలేదని చెబుతున్నారు.గతంలో పీసీసీ కోశాధికారిగా పనిచేసిన వాళ్లంతా వెంటనే బాధ్యతలు చేపట్టడం.. గాంధీభవన్‌కు తరచూ రావడం కనిపించేది పార్టీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారు. సుదర్శన్‌రెడ్డి వాళ్లందరికీ భిన్నాంగా కనిపిస్తున్నారనేది గాంధీభవన్ వర్గాల అభిప్రాయం. మొన్నటి వరకు పదవులు రాలేదని కినుక వహించి.. తీరా ఆ పదవులు వచ్చాక అలకబూని ఏం చేస్తున్నారో కేడర్‌కే అర్థంకాని పరిస్థితి ఉందట. కాంగ్రెస్ దగ్గర నిధులు ఏమున్నాయి? ఆ మాత్రం దానికి కోశాధికారితో పనేం ఉంటుందని అనుకున్నారో ఏమో.. సుదర్శన్‌రెడ్డి పదవిని లైట్ తీసుకున్నారని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారట.

# హీటెక్కిన కాపు రాజకీయం

విజయవాడ, జూన్ 24, ఏపీలో కాపు రాజకీయం హీటెక్కింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో కాపు నేతలపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీంతో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చాలా రోజులు తర్వాత రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. ప్రశాంతంగా కనిపించే కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంలో ఆవేశం కట్టలు తెగింది.. నిరసనలు తప్ప విమర్శలకు సైతం దూరంగా ఉండే పెద్దాయన ఒక్కసారిగా సవాళ్లు విసిరారు. రాజకీయాలు వదిలేసిన ఆయన మళ్లీ పోటీకి సై అంటున్నారు. ఎక్కడ చెడిందో కానీ.. ఈ ఇద్దరి మధ్య యుద్ధం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఇందులో పార్టీలు, వ్యక్తులు, సినిమా ప్రముఖులు సైతం ఎంట్రీ ఇవ్వడం సంచలనంగా మారింది.ఏపీలో కాపు రాజకీయం కొత్త మలుపు తిరుగుతోంది. కాపు వర్సస్ కాపు యుద్ధం మొదలైంది. కాపు ఉద్యమ నాయకుడు ముదగ్రడ తనదైన లేఖలతో జనసేనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పిఠాపురం నుంచి తనపై పోటీకి సిద్ధపడాలని పవన్ కల్యాణ్‌కు సవాల్ చేశారు ముద్రగడ. కాకినాడ ఎమ్మెల్యేతో కలిపి తనను ఎందుకు తిట్టారని ప్రశ్నించారు. శక్తి..పౌరుషం మీకు ఉన్నాయని భావిస్తున్నానంటూ తీవ్రంగా లేఖ రాశారు ముద్రగడ. కాపుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని పవన్ ను ముద్రగడ ప్రశ్నించడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వంగవీటి రంగా హత్య నుంచి నిన్నటి ద్వారంపూడి ఇష్యూ వరకూ అన్ని అంశాలను లేఖలో ప్రస్తావించిన ముద్రగడ లేఖ ఇప్పుడు కలకలం రేపుతోంది.మరోవైపు పవన్ కల్యాణ్ పై తీవ్ర ఆరోపణలు చేశారు పోసాని కృష్ణమురళి. కాపుల్లో గొప్ప నాయకుడిగా ఉన్న ముద్రగడను తిడుతూ చంద్రబాబును పవన్ కల్యాణ్ పొగడటం వింతగా ఉందన్నారు పోసాని. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని.. ఇందులో భాగంగానే ముద్రగడపై పవన్‌ను విమర్శలు చేస్తున్నారన్నారు సజ్జల. ముద్రగడ వెనుక వైసీపీ ఉందనేది అవాస్తవమన్న సజ్జల.. ముద్రగడ కాపులకోసం పనిచేసే వ్యక్తి అన్నారు. ముద్రగడ లేఖ వెనక వైసీపీ ఉందంటోంది జనసేన. ఏవరో రాసిస్తే సంతకాలు చేస్తున్నారని ఆరోపించారు ఈ పార్టీ నాయకులు. మొత్తానికి గోదావరి తీరంలో కాపు రాజకీయం రసవత్తరంగా నడుస్తోంది. పవన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

దీంతో పవన్ అభిమానులు ముద్రగడను టార్గెట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయనపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకు ముద్రగడ కూడా అంతే స్థాయిలో కౌంటర్ ఇస్తున్నారు. ఇక పవన్ కల్యాణ్‌పై తాను పోటీ చేస్తానని ముద్రగడ సవాల్ విసిరారు.ఈ నేపథ్యంలో ముద్రగడ పద్మనాభంపై కాపు సీనియర్ నాయకుడు హరిరామజోగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధికోసమే ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమం చేపట్టారన్నారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ చేసింది సున్నానేనని విమర్శించారు. ముద్రగడకు పవన్ విమర్శించే స్థాయి లేదని హరి రామ జోగయ్య వ్యాఖ్యానించారు. కాపుల కోసం పవన్ కల్యాణ్ పార్టీ పెట్టలేదని చెప్పారు. ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకే పవన్ రాజకీయాల్లోకి వచ్చారని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

# ఐ ప్యాక్ లో ముగ్గురు మాజీ మంత్రులు

విజయవాడ, జూన్ 24, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో నివేదికలు చెప్పించుకుంటూ అభ్యర్థుల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇందులో 15 మంది ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదని తేలినట్టు పేర్కొన్నారు. పనితీరు సరిగ్గా లేని వారికి వ్యక్తిగతంగా రిపోర్టులు పంపి, వారితో మాట్లాడతానని, అప్పటికి వారి పనితీరు మారకపోతే టికెట్లు ఇవ్వలేనని సీఎం జగన్ స్పష్టం చేశారు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి పనితీరు బాగోలేదు అని చెప్పిన ఎమ్మెల్యేలలో మాజీ మంత్రులు కూడా ఉన్నారని సమాచారం. ఎమ్మెల్యేలతో నిర్వహించిన వర్క్ షాప్ లో కొంతమందికి టికెట్లు అనుమానమేనని ముందుగానే తేల్చేశారు సీఎం జగన్మోహన్ రెడ్డి అయితే ఆ పదిహేను మందిలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కొడాలి నాని, పేర్ని నాని పేర్లు ఉన్నట్టుగా ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోసం ప్రతిపక్ష టీడీపీని, జనసేనను, బీజేపీని తూర్పారబట్టే ముగ్గురు మాజీ మంత్రుల పేర్లు ఈ లిస్టులో ఉండటం నిజంగా వారికి షాక్ అనే చెప్పాలి.. ప్రతిపక్ష పార్టీలపై చీటికిమాటికి విరుచుకు పడే ఈ ముగ్గురు మాజీ మంత్రులు సీఎం జగన్ మోహన్ రెడ్డి టికెట్ ఇవ్వకపోతే ఏ పార్టీలోకి వెళ్ళలేని పరిస్థితి.

టికెట్ ఇవ్వకుంటే, మంత్రులుగా పనిచేసిన వీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఇమడలేని పరిస్థితి. దీంతో తాజా పరిణామాలతో వీరికి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్టుగా ఉందని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. ప్రజా క్షేత్రంలో పని చేసి ప్రజల మద్దతు పొందితే ఆలోచిస్తానని సీఎం జగన్ చెప్తున్నా వీరికి ప్రజా మద్దతు దొరుకుతుందా? అనేది కూడా పెద్ద ప్రశ్నే. ఏది ఏమైనా జగన్మోహన్ రెడ్డి కోసం ఏమైనా చేస్తామని చెప్పే వీరు, సీఎం జగన్మోహన్ రెడ్డి ఒకవేళ టికెట్ ఇవ్వకపోతే ఏం చేస్తారు? సైలెంట్ గా ఉంటారా లేక పక్క చూపులు చూస్తారా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# మిర్చి..మూడు నెలల్లో రూ.4,500 పెరుగుదల



గుంటూరు, జూన్ 24,ఎండు మిర్చి ధర రోజు రోజుకూ పెరుగుతోంది. మార్కెటింగ్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల నేపథ్యంలో దళారుల ప్రమేయం తగ్గి, వాస్తవ ధరలు రైతులకు అందుతున్నాయి. చీడపీడల కారణంగా ఏడాది పంట దిగుబడులు తగ్గినా.. ధరలు పెరుగుతుండటం రైతన్నలకు ఊరటనిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా 341 మిర్చి రకం ధర ఏకంగా క్వింటాల్ రూ.26 వేలకు చేరింది. దీంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన ఎండు మిర్చిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎగబడుతున్నారు. మిర్చి పైరుకు గత ఏడాది తెగుళ్లు సోకడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఇదే సందర్భంలో ఎగుమతులు పెరిగాయి. బంగ్లాదేశ్ వంటి దేశాలకు సైతం ఎగుమతి కావడం, దేశీయంగా డిమాండ్ పెరగడంతో ధరలు ఎగబాకుతున్నాయి. దీంతోపాటు నాణ్యమైన సరుకు లభ్యత తక్కువ ఉండటం ధరల పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. విదేశాలకు ఎగుమతి అయ్యే తేజ, బాడిగ రకాల మిర్చికి గతంలో అధిక ధర ఉండేది. అందుకు భిన్నంగా ప్రస్తుతం 341 రకం మిర్చికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ఈ రకం మిర్చి ధర కనీవినీ ఎరుగని రీతిలో ఎగబాకుతోంది. మార్చి నెలలో 341 మిర్చి క్వింటాల్ రూ.21,500 ధర పలికి రికార్డు సృష్టించింది. ఈ ధర క్రమంగా పెరుగుతూ.. ప్రస్తుతం రూ.26 వేలకు చేరింది. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గుంటూరు, నడికుడి, ఖమ్మం, వరంగల్ మార్కెట్లలో నాణ్యత గల అన్ని రకాల మిర్చి ధరలు పెరుగుతున్నాయి. క్వింటాల్‌కు సగటున రూ.20 వేలకు పైగా పలుకుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లోని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన మిర్చిని సైతం కొనేందుకు వ్యాపారులు ఎగబడటంతో సందడి నెలకొంది. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, కర్నూలు, తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో 341 రకం మిర్చిని సాగు చేస్తారు. చిక్కటి ఎర్ర రంగు కలిగి ఉండే ఈ రకాన్ని కారం తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దేశీయంగా పచ్చళ్ల తయారీతోపాటు, గృహావసరాలకు వాడుకోవడానికి ఎక్కువగా ఇష్టపడతారు. ఉత్తర భారతదేశంలో ఈ రకానికి మంచి డిమాండ్ ఉంది. కొత్త పంట నవంబర్ వరకు వచ్చే అవకాశం లేకపోవడంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి

# పశ్చిమ వైసీపీలో దూకుడు




ఏలూరు, జూన్ 24, పశ్చిమగోదావరి జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ నెగ్గని రెండు నియోజకవర్గాల్లో ఉండి ఒకటి. ఇక్కడ వైసీపీలో మొదటి నుంచి వర్గపోరు తీవ్రంగానే ఉంది. పార్టీ బలోపేతానికి ఇంఛార్జ్ పదవులు చేపడుతున్న నేతలు.. కేడర్‌ను పట్టించుకోరనే విమర్శలు వినిపిస్తాయి. ఇప్పటికే నియోజకవర్గంలో మూడుసార్లు ఇంఛార్జులను మార్చారు. అయిన్పటికీ పరిస్థితి మొదటికొస్తుంది తప్పితే మార్పు లేదట. గత ఎన్నికల్లో ఓడిన పీవీఎల్ నరసింహరాజును ఆ మధ్య ఇంఛార్జ్ పదవి నుంచి తప్పించారు. తాజాగా మళ్లీ ఆయనకే పగ్గాలు ఇచ్చారు. దీంతో ఉండి వైసీపీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదంటోంది కేడర్.ఉండి వైసీపీ ఇంఛార్జ్‌గా అప్పట్లో మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు ఉండేవారు. ఆయన 2014లో ఓడిపోవడంతో.. 2019లో సర్రాజును కాదని.. పీవీఎల్ నరసింహారాజును బరిలో దించింది పార్టీ. ఈ మార్పు వర్కవుట్ కాలేదు. ఉండిలో పార్టీ నేతల మధ్య సమన్వయం లేదని భావించిన వైసీపీ పెద్దలు నరసింహారాజును తప్పించి.. గోకరాజు రామరాజును ఇంఛార్జ్‌గా నియమించారు. ఏమైందో ఏమో.. రామరాజును తప్పించి మళ్లీ నరసింహారాజును తెరపైకి తీసుకొచ్చింది పార్టీ. అసలే గ్రూపుల గోలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో పీవీఎల్‌కు మళ్లీ ఎందుకు పగ్గాలు అప్పగించారన్నది కేడర్ ప్రశ్న. ఆయన గ్రూపులను ప్రోత్సహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడూ అదే జరుగుతుందని భయపడుతున్నారట. అసలు ఈ పంచాయితీ మనకెందుకు అని భావిస్తున్న కొందరు నేతలు తాజా పరిణామాలు రుచించక పార్టీ మారే ఆలోచనలో ఉన్నారట.వైసీపీ గ్రామ కమిటీలలో పార్టీ కోసం పని చేసిన వారికి కాకుండా.. తనకు అనుకూలంగా ఉన్నవారికే నరసింహారాజు చోటు కల్పించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ కమిటీలపై వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీలకు కూడా సమాచారం లేదట. ఉండిలో వైసీపీ బలోపేతం కోసం మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజుకు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. పీవీఎల్ నరసింహారాజు డీసీసీబీ ఛైర్మన్‌ను చేశారు. నియోజకవర్గంలో గోకరాజు రామరాజు కుటుంబానికి పట్టు ఉంది. ఇంతచేసినా ఉండిలో వైసీపీకి తేడా కొట్టడానికి కారణం సమన్వయ లోపమే అన్నది కేడర్ చెప్పే మాట. పదవుల్లో ఉన్న నేతలు కేడర్‌ను చేరదీయకపోవడం.. కేడర్ విశ్వసించేలా పనులు చేపట్టకపోవడం పెద్దలోటుగా చెబుతున్నారు. ఇప్పుడు పాతరాజుగారే మళ్లీ ఇంఛార్జ్‌గా వచ్చారు. మరి.. గతంలోలా వర్గాలను ప్రోత్సహిస్తారో? లేక అందరినీ కలుపుకొని వెళ్తారో చూడాలి.

# ధర్మవరంపై పరిటాల గురి

అనంతపురం, జూన్ 24, రిటాల శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఎన్నికల్లో రాప్తాడు నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన శ్రీరామ్ ఈసారి ధర్మవరం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. రాప్తాడు నుంచి పరిటాల సునీత పోటీ చేసే అవకాశాలున్నాయి. ధర్మవరంలోనూ పరిటాల కుటుంబానికి కొంత గ్రిప్ ఉండటంతో ఈసారి అక్కడి నుంచి పోటీ చేసి శాసనసభలోకి అడుగు పెట్టాలని శ్రీరామ్ భావిస్తున్నారు. సూరి వెళ్లిపోవడంతో... ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీకి పట్టుంది. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ తరుపున గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి ధర్మవరం నుంచి గెలిచారు. అయితే 2019లో ఓటమి పాలయిన తర్వాత తనకున్న సమస్యల దృష్ట్యా ఆయన బీజేపీలో చేరారు. దీంతో ధర్మవరం నియోజకవర్గ ఇన్ చార్జి బాధ్యతలను పరిటాల శ్రీరామ్ కు చంద్రబాబు అప్పగించారు. తొలుత అయిష్టంగానే బాధ్యతలను తీసుకున్న శ్రీరామ్ తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో తన పట్టును పెంచుకునే ప్రయత్నం గత కొంతకాలంగా చేస్తున్నారు. తరచూ పర్యటిస్తూ తనకంటూ ప్రత్యేక క్యాడర్ ను ఏర్పాటు చేసుకున్నారు. టీడీపీలోకి సూరి... ప్రస్తుతం బీజేపీలోనే వరదాపురం సూరి కొనసాగుతున్నారు. కానీ ఎన్నికల నాటికి వరదాపురం సూరి తిరిగి టీడీపీలోకి వస్తారన్న ప్రచారాన్ని ఆయన అనుచరులు చేస్తున్నారు. ఇది పరిటాల వర్గానికి మింగుడుపడటం లేదు. దీంతో వరదాపురం సూరిపై నేరుగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. సూరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అక్రమాలను పరిటాల వర్గం తరచూ బయటపెడుతూ ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని ఎప్పటికప్పుడు పరిటాల శ్రీరామ్ పార్టీ అధినాయకత్వానికి తెలియజేస్తున్నారు. చంద్రబాబు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పడంతో పరిటాల శ్రీరామ్ కు తనకు ధర్మవరం టిక్కెట్ గ్యారంటీ అని భావిస్తున్నారు. కానీ లాబీయింగ్ చేసి చివరి క్షణంలోనైనా వరదాపురం సూరి పార్టీలో చేరగలరని, లేకుంటే పొత్తులు కుదిరితే అటువైపు నుంచి సూరి వస్తారని భావించిన పరిటాల శ్రీరామ్ నేరుగా ఆయనపై విమర్శలు చేస్తున్నారు. మొత్తం మీద పరిటాల శ్రీరామ్ ధర్మవరం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరి సూరి చివరకు ఎగరేసుకుపోతారా? లేక శ్రీరామ్ కే సీటు దక్కుతుందా? అన్నది చూడాలి. అయితే ఇద్దరి మధ్య విభేదాలు మరోసారి సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి అడ్వాంటేజీగా మారే అవకాశాలు లేకపోలేదు.

# టీడీపీ, జనసేన కలిసే పోటీ



విజయవాడ, జూన్ 24, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కలిసి వెళ్లడం ఖాయమన్న అభిప్రాయం ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా ఉంది. జరుగుతున్న పరిణామాలు, ఇటు టీడీపీ.. అటు జనసేన నుంచి వస్తున్న సంకేతాలు కూడా ఆ అభిప్రాయాలకు బలం ఇస్తున్నాయి. వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకూడదంటూ పవన్ చేస్తున్న ప్రతిపాదనకు ఆయన మిత్రపక్షం బీజేపీ సంగతేమో కానీ.. టీడీపీ మాత్రం సై సై అంటోంది. కలిసి వెళితే కొట్టేస్తాం? ఇక మనకు తిరుగే లేదనుకుంటోంది పసుపు పార్టీలోని ఓ వర్గం. కానీ?అదే పార్టీకి చెందిన మరికొంతమంది నేతల ఆలోచన మాత్రం పూర్తి భిన్నంగా ఉందట. మన ఎత్తులు మనకుంటే చాలు? వాళ్ళతో పొత్తుల అవసరమే లేదని వాదిస్తున్నారట ఆ నాయకులు. ఆల్ ఈజ్ వెల్. అంతా సెట్ అనుకుంటున్న టైంలో ఏం మాట్లాడుతున్నారు మీరు? ఎందుకు లేనిపోని బీరాలని ఎవరైనా అడిగితే?వాళ్ల వెర్షన్ డిఫరెంట్‌గా ఉందట. గతంతో పోల్చుకుంటే టీడీపీకి మంచి మైలేజ్ వచ్చిందని, జనం స్పందన అద్భుతంగా ఉంటోందని, అలాంటప్పుడు వేరే వాళ్ళతో కలిసి వెళ్లి మనల్ని మనమే తక్కువ చేసుకోవడం ఎందుకన్నది ఆ నాయకుల వైఖరిగా చెబుతున్నారు. దీంతో పొత్తుల వ్యవహారంపై టీడీపీలో కాస్త గందరగోళం ఉన్నట్టే తెలుస్తోంది.టీడీపీలో ఈ తరహా చర్చ జరగడానికి వేరే కారణాలున్నాయట. గతంతో పోల్చుకుంటే జనసేన, పవన్ కళ్యాణ్ గ్రాఫ్ పడిపోతోందన్నది కొంత మంది టీడీపీ నేతల విశ్లేషణగా చెబుతున్నారు. పవన్ గతంలో తన బలాలు, బలహీనతల గురించి చెప్పారని, ఈసారి తాను సీఎంగా ఉండడం అసాధ్యమనే విషయాన్ని తన కేడర్‌తో పాటు ప్రజలకు కూడా వివరించారని అంటున్నారు. అంతా అయ్యాక.. మళ్లీ ఇప్పుడు వారాహి యాత్రలో ఇంకో రకంగా మాట్లాడ్డం చూస్తుంటే?మిగతా ప్రజలతో పాటు కాపు సామాజిక వర్గంలో కూడా నెమ్మదిగా పవన్ మీద నమ్మకం సన్నగిల్లుతోందన్నది వాళ్ళ వెర్షన్. తాను గతంలో వివిధ మీటింగ్స్‌లో ఏ విషయాన్ని అయితే చెప్పారో.. వారాహి యాత్రలో కూడా అదే చెప్పి ఉంటే.. పవన్‌కళ్యాణ్ ఒక నిర్ణయం తీసుకున్నారు, దానికే కట్టుబడి ఉన్నారన్న అభిప్రాయం కలిగేదని, అలా కాకుండా?. అప్పుడొకలా, ఇప్పుడొకలా మాట్లాడ్డం ఆయన క్రెడిబిలిటీని దెబ్బతీస్తోందన్నది ఆ టీడీపీ నేతల అభిప్రాయం అట.ఈ పరిస్థితుల్లో జనసేనతో పొత్తు పెట్టుకోవడం కంటే విడిగా పోటీ చేయడమే బెటరని పార్టీ నాయకత్వానికి గట్టిగానే చెబుతున్నారట కొందరు టీడీపీ నేతలు. పవన్ కళ్యాణ్‌తో పొత్తు పెట్టుకుని ఆ పార్టీకి పాతిక సీట్లిచ్చి.. వాటిల్లో మెజార్టీ సీట్లు ఓడిపోతే వైసీపీకి అడ్వాంటేజ్ అవుతుందని వారు వాదిస్తున్నట్టు తెలిసింది. 2009లో మహాకూటమి ఏర్పాటు చేసి బీఆరెస్‌కు కేటాయించిన వాటిలో ఎక్కువ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే తరహాలో పవన్‌కు ఎక్కువ కేటాయించి.. వాటిల్లో మెజార్టీ సీట్లు కోల్పోతే? 2009 సీన్ రిపీట్ అవుతుందేమోనన్న భయం కూడా టీడీపీ వర్గాల్లో ఉందట. అందుకే విడివిడిగా పోటీ చేస్తేనే మంచిదంటున్నారట సదురు నేతలు. అయితే.. ఇలాంటి సూచనలు చేసే వాళ్లలో ఎక్కువ మంది పొత్తు ఉంటే మా టిక్కెట్లు గల్లంతవు తాయని భయపడే వాళ్ళే ఎక్కువగా ఉన్నట్టు తెలిసింది. చివరికి ఎవరి మాట నెగ్గుతుందో? టీడీపీ నాయకత్వం ఫైనల్‌గా ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సింహపురిలో సిగపట్లు

నెల్లూరు, జూన్ 24, : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మళ్ళీ వైసీపీ జెండా ఎగరవేసేందుకు స్కెచ్ వేస్తోంది ఆ పార్టీ నాయకత్వం. సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీకి దూరం కావడంతో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. శ్రీధర్ రెడ్డి పార్టీకి దూరమైన తర్వాత? రూరల్ పరిధిలో వైసీపీకి చెందిన 16 మంది ఆదాల వైపునకు వచ్చారు. మరో పదిమంది శ్రీధర్ రెడ్డితోనే కొనసాగుతున్నారు. శ్రీధర్ రెడ్డి వర్గంలోని కార్పొరేటర్ల డివిజన్ లలో తన వర్గానికి చెందిన నేతలను ఇంఛార్జీలుగా నియమిస్తున్నారు ఆదాల. కొన్ని చోట్ల ఇంకా సరైన నేతలు దొరకకపోవడంతో అక్కడ పట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలిస్తున్నారు.వారం రోజుల నుంచి ఆదాల దూకుడు పెంచడంతో స్థానిక నేతలు కొందరు ఆయన వైపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా తానే పోటీ చేస్థానని ఇప్పుడు సహకారం అందిస్తే తర్వాత తాను మరింత సహకరిస్తానని కింది స్థాయి నాయకులకు చెబుతున్నారట ఆదాల. తమ అనుచరులు అటువైపు చూస్తుంటడంతో కోటంరెడ్డి వర్గంలోని కార్పొరేటర్లకు పల్స్‌రేట్ పెరిగిపోతోందట. కొందరు ఆదాలతో ఫోన్‌లో టచ్‌లో ఉంటు?.. మద్దతిస్తామని చెబుతున్నారట. ఇప్పటికే నలుగురు కార్పొరేటర్లు ఆదాల వైపు వెళ్లేందుకు సిద్ధమైనా.. శ్రీధర్ రెడ్డి నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గి వెనుకాడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆదాల కొత్త స్కెచ్‌లో భాగంగా మొదట మహిళా కార్పొరేటర్ల భర్తలు.. వారి కుటుంబ సభ్యులను తన వైపునకు తిప్పుకుంటున్నారట. కుటుంబ సభ్యులు వచ్చేస్తే? తర్వాత వాళ్ళు రాక ఎక్కడికిపోతారన్నది ఆయన లాజిక్ అట. పైగా ప్రజల్ని, కార్పొరేటర్స్‌ని ఆకట్టుకునేందుకు అక్కడ అభివృద్ధి కార్యక్రమాల జోరు పెంచారట.పనులు జరుగుతుండడంతో ఆ డివిజన్ల ఇన్ఛార్జులకు ఆర్థికంగా ప్రయోజనం కూడా కలుగుతోంది. అలా ఎన్నికల సమయానికి అన్ని డివిజన్లలో బలమైన వర్గాన్ని సిద్ధం చేసుకోవాలన్నది ఎంపీ వ్యూహంగా చెబుతున్నారు. 2014 నుంచి 2019 వరకూ టిడిపి తరపున నియోజకవర్గ వ్యవహారాలను ఆదాల పర్యవేక్షించారు. ఆ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు. ప్రస్తుతం వైసీపీలో ఉన్నా?అప్పుడు తనకు మద్దతిచ్చిన టీడీపీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది. మొత్తం మీద సింహపురి సిత్రాలు రాబోయే రోజుల్లో కొత్తగా మారబోతున్నాయి.

# కుక్కర్‌లో వండిన అన్నం ఆరోగ్యానికి మంచిదేనా..



సాధారణం చాలా మంది ఇళ్లలో కానీ రూంలలో అన్నం ప్రెషర్ కుక్కర్లో వండుతుంటారు. ప్రెషర్ కుక్కర్లు లేని సమయంలో కట్టెల పొయ్యిపై, ఆ తర్వాత గ్యాస్ సిలిండర్‌పై గిన్నెలోనే వండేవారు. ఇప్పుడు కాలం మారుతున్నకొద్ది విధానాన్ని మార్చుకుంటున్నారు. ప్రెషర్ కుక్కర్లలో వండే వారు చాలా మందే ఉన్నారు. దీని వల్ల గ్యాస్ ఆదా కావడమే కాకుండా అన్నం త్వరగా అవుతుంది. మన దేశంలో అన్నం ప్రధానమైనది. దేశంలోని చాలా ప్రాంతాల్లో వరి అన్నాన్ని ఆహారంగా చాలా మంది తీసుకుంటారు. అయితే ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండితే ఆరోగ్యానికి మంచిదేనా..? కాదా అన్న సందేహం కలుగుతుంటుంది. దీనిపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే? ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండుకుని తినడం ఆరోగ్యానికి మంచిదేనని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రెషర్ కుక్కర్‌లో వండే అన్నం రుచిగా ఉండడమే కాకుండా కుక్కర్‌లో వండిన అన్నంలో పిండి పదార్థం తొలగిపోతుందట. అంతేకాకుండా ఫ్యాట్ కంటెంట్ కూడా తక్కువగా ఉంటుంది. కుక్కర్‌లో వండిన అన్నంలో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్ లాంటి నీటిలో కలిగే పోషకాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇక కుక్కర్‌లో వండిన అన్నంతో ఆరోగ్య ప్రయోజనాలున్నాయంటున్నారు. అన్నం సులువగా జీర్ణమవుతుంది. ఈ అన్నంలో ప్రోటీన్స్, పిండి పదార్థాలు, ఫైబర్ కంటెంట్ లాంటి పోషకాలు కూడా ఉంటాయట. ప్రెషర్ కుక్కర్‌లో వండటం వల్ల బియ్యంలో, నీళ్లలో ఉండే హానికర బ్యాక్టీరియా నశించిపోతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు.

# దోశపిండిని ఫేస్ ప్యాక్ లా వాడుకోవచ్చు!




ప్రతి ఒక్కరు కూడా అందంగా కనిపించాలని చేయని ప్రయత్నం అంటూ ఉండదు. బ్యూటీ పార్లర్ కి వెళ్ళడం, రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడం, ఎవరైనా ఏదైనా సలహా ఇస్తే దాన్ని పాటించడం. ఇలా ఒకటేమిటి ఏదైనా సరే చేయడానికి అసలు ఆలోచించారు, బ్వెంతనే చేసేస్తారు. కారణం అందరిలోకి నేనే ప్రత్యేకంగా కనిపించాలి, అందంగా మెరిసిపోవాలి అనే ఆరాటం. అయితే మార్కెట్‌లో దొరికే ప్రోడక్ట్స్‌కి బదులుగా మనకి దొరికే వాటిని, మన ఇంట్లో వుండే వాటిని ఉపయోగిస్తే కూడా మంచి ఫలితం కనబడుతుంది. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేకుండా అందంగా మారచ్చు. పైగా దీని కోసం ఎక్కువ డబ్బులు వెచ్చించక్కర్లేదు. అటువంటి ఫేస్ ప్యాక్ ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. పెరుగు ఇంకా శెనగ పిండి ఫేస్‌ప్యాక్ ×పెరుగు 1 టీస్పూన్ × శనగ పిండి 1/4 టీస్పూన్ ×చిటికెడు పసుపు ×మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి × 10 నిమిషాలు అలాగే ఉంచండి ×గోరువెచ్చని నీటితో వాష్ చేయండి తేనె ఇంకా శెనగ పిండి ఫేస్‌ప్యాక్ ×తేనె 1 టీస్పూన్ × శనగ పిండి½ టీస్పూన్ ×చిటికెడు పసుపు ×మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి × 10 నిమిషాలు అలాగే ఉంచండి ×గోరువెచ్చని నీటితో వాష్ చేయండి ఓట్స్ ఇంకా పాల ఫేస్‌ప్యాక్ × ఓట్స్ పిండి (ఎంపిక ప్రకారం పరిమాణం) × పాలు (మృదువైన స్థిరత్వం కోసం) ×మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి ×సెమీ డ్రై అయినప్పుడు వాష్ చేయండి హోల్‌వీట్ ఇంకా పాల ఫేస్‌ప్యాక్ × గోధుమ పిండి 1 టీస్పూన్ ×పాలు/బాదం పాలు (ఎంపిక ప్రకారం పరిమాణం) × పేస్ట్‌లా బాగా కలపాలి × ముఖానికి అప్లై చేసి 10 నిమిషాల పాటు అలాగే ఉంచండి ×గోరువెచ్చని నీటితో వాష్ చేయండి ఆయుర్వేదిక్ ఫేస్ ప్యాక్ తేనె ఇంకా నిమ్మ పేస్ ప్యాక్ ×తేనె 1 టీస్పూన్ × కొన్ని చుక్కల నిమ్మరసం × ముఖంపై అప్లై చేయండి × 10 నిమిషాల తర్వాత వాష్ చేయండి. ఇడ్లీ పిండి ఫేస్‌ప్యాక్ × దోసె లేదా ఇడ్లీ పిండి తీసుకోవాలి ×చిటికెడు పసుపు పొడి × బాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి × వాష్ చేయండి అరటి ఇంకా తేనె ఫేస్‌ప్యాక్ అరటి పండు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడానికి చాలా ఉపయోగ పడుతుంది. ఈ మధ్య కాలంలో చాలా సెలబ్రిటీలు కూడా ఈ చిట్కాలను ఉపయోగించి సోషల్ మీడియాలో అందరితో పంచుకుంటున్నారు. దీనిని ఉపయోగించడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు ఎందుకంటే వీటిలో ఎటువంటి కెమికల్స్ ఉండవు మరియు దీనిని ఇంటిలోనే తయారు చేసుకో వచ్చు. × అరటిపండ్లు ×కొంచెం తేనె ×½ టీస్పూన్ బియ్యం పిండి లేదా శెనగ పిండి × బాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి × చక్కగా వాష్ చేయండి బియ్యం ఇంకా దోసకాయ ఫేస్‌ప్యాక్ ×బియ్యం పిండి, దోసకాయ రసం × బాగా కలపండి × ముఖంపై అప్లై చేయండి ×నీళ్లతో వాష్ చేయండి మిల్క్ క్రీమ్ ఫేస్‌ప్యాక్ × మరిగించిన తర్వాత పాల మీగడ × ముఖానికి నేరుగా అప్లై చేయండి పొడి చర్మ సౌందర్యానికి మాత్రమే సిఫార్సు చేయబడింది. దోశ పిండి ఫేస్‌ప్యాక్ ×సాంప్రదాయ దోస పిండి (పెరుగు లేదా సోడా లేకుండా) చిటికెడు పసుపుతో కలుపుతారు × 3-4 రోజులు రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయండి × ముఖం ఇంకా శరీరానికి ఉపయోగించొచ్చు బొప్పాయి రసాన్ని నేరుగా చర్మంపై అప్లై చేయాలి పైగా పండిన అరటిపండును తేనెతో మెత్తగా చేసి ముఖానికి రాసుకోవాలి నిమ్మకాయ ఇంకా తేనె కలిపి అప్లై చేయాలి కనుక మర్చిపోకుండా మీకు ఖాళీ దొరికినప్పుడల్లా ఈ చిట్కాని ఫాలో అవ్వండి దీంతో చర్మ సమస్యలు తగ్గుతాయి. అలాగే ఏదైనా ఇబ్బందులు ఉన్నా కూడా పోతాయి. కాబట్టి ఈ విధంగా ప్రయత్నం చేసి చూడండి. కెమికల్స్ వంటివి ఉండవు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు మీకు కలగవు. యాక్నితో బాధ పడే వాళ్లకు ఇది చాలా మంచి టిప్. కాబట్టి యాక్ని ఎక్కువగా ఉన్న వాళ్ళు దీన్ని ఫాలో అయితే చక్కటి ఫలితం పొందవచ్చు.

# ముఖం అందంగా కనిపించాలంటే..?



అందమైన మోము కావాలి అని ఎవరికి మాత్రం ఉండదు. అందుకోసం వేలకు వేలు పోసి బ్యూటీ పార్లర్ చుట్టూ తిరుగుతూ, సమయం మరియు డబ్బుని వెచ్చిస్తుంటారు. అయితే ఎక్కడికి వెళ్ళకుండా, ఏమాత్రం ఖర్చు లేకుండా ఇంట్లోనే కాస్త సమయం వెచ్చిస్తే అందమైన మెరిసే మోము మీసొంతం. ఎలా అనుకుంటున్నారా? ఏమి లేదు సింపుల్ ఇంట్లో దొరికే వస్తువులతో చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు మెరిసే అందమైన మోము మీసొంత.. మరిక ఆలస్యం దేనికి ఆ చిట్కాలేంటో చూసేద్దామా.. × ఆవాలు రుబ్బి ఆ ముద్దను ముఖానికి రాసుకుంటే ముఖం చర్మం శుభ్రపడుతుంది.× ఆవపొడి లో సెనగపిండి, కాస్త వేరుశెనగ నూనె కలిపి, నాలుగు నుంచి ఆరు రోజుల పాటు ముఖానికి రాసుకోవాలి. ఫలితాన్ని మీరే తెలుసుకుంటారు. × రాత్రి శనగపప్పును నానబెట్టి ఉంచి కొద్దిగా రూబీ పెరుగు, ముల్తానీ మట్టి, పన్నీరు కలిపి పేస్టా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకుని పావుగంట పాటు ఉంచుకొని కడిగేయాలి. ముఖచర్మం వికసిస్తుంది. × ముల్తానీ మట్టిలో, ఒక చెంచా చందనం పొడి, నాలుగు చెంచాల పన్నీరు, ఒక చెంచా బాదాముల పొడి కలిపి పేస్ట్ చేసి ముఖానికి మెడకు రాసుకోవాలి. ముఖం మీద మచ్చలు మొటిమలు పోగొట్టేందుకు ఉపయోగపడుతుంది. ఈ పేస్టును కాళ్లు చేతులకు రాసుకోవచ్చు.× బియ్యం పిండిలో చిటికెడు పసుపు, కాస్త ఆవపొడి, పన్నీరు కలిపి గట్టి ముద్దగా చేయాలి. దీన్ని స్నానం చేసే ముందు ముఖానికి శరీరానికి రాసుకుని స్నానం చేస్తే చర్మం వికసిస్తుంది. × పాల మీగడలో నిమ్మరసం, టొమాటో రసం, ముల్తానీమట్టి, చందనం పొడి కలిపి పేస్టా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఎండి పోయేదాకా ఉంచుకోవాలి. ఎండిపోయాక దూదితో నిదానంగా రుద్దుతూ తీసేయాలి.


# నోట్లో నుండి దుర్వాసన వస్తుందా?

మనం ఎవరితో అయినా మాట్లాడుతూ ఉన్నప్పుడు వాళ్లు కంఫర్ట్ గా ఫీల్ అవ్వాలి. అలా ఫీల్ అవ్వాలి అంటే మన మొహం పై చిరునవ్వు, ప్రశాంతతతో పాటు నోటి నుండి ఎటువంటి దుర్వాసన రాకుండా ఉండాలి. అయితే కొంతమందిలో చక్కటి చిరునవ్వు ప్రశాంతత ఉన్నాకూడా నోట్లో నుండి దుర్వాసన వస్తూ ఉంటుంది. ఇటువంటి వారితో ఎవరైనా మాట్లాడాలి అంటే సంకోచిస్తూ ఉంటారు. అయితే వీరు బ్రష్ చేసుకోరా అంటే... చక్కగా బ్రష్ చేసుకుంటారు. రెండు పూటలా బ్రష్ చేసినా కూడా వారి నోట్లో నుంచి వాసన అనేది వస్తూ ఉంటుంది. అటువంటి వారికోసం కొన్ని వంటింటి చిట్కాలు. × ఏలకుల గింజలను ప్రతిరోజు రోజుకు ఐదారుసార్లు గా నములుతూ ఉంటే నోటిదుర్వాసన తగ్గిపోతుంది. × భోజనం చేసిన తర్వాత చిన్న దాల్చినచెక్క ముక్కను నోటిలో వేసుకొని చప్పరిస్తుంటే నోటి దుర్వాసన తగ్గిపోయి దంతాలు పుచ్చిపోకుండా ఉంటాయి. × భోజనం చేసిన తర్వాత లవంగము చప్పరిస్తుంటే నోటిదుర్వాసన తగ్గిపోతుంది. × ప్రతిరోజూ కొద్దిగా వామును నమిలి తింటుంటే నోటిదుర్వాసన తగ్గిపోతుంది. × చెరుకుగడను పండ్లతో నమిలి తింటుంటే దంతాలు చిగుళ్లు గట్టిపడతాయి కాకుండా నోట్లోని క్రిములు నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. × ఉప్పును లవంగాలను కలిపి నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉంటే నోటి దుర్వాసనతో పాటు ఆయాసం కూడా తగ్గిపోతుంది.

# వేరుశెనగలను ఉడికించి రోజూ తింటే.. ఎన్నో లాభాలు

పొట్టు తీసిన వేరుశెనగలను సహజంగానే రోజూ చాలా మంది వాడుతుంటారు. ముఖ్యంగా ఉదయం తీసుకునే ఇడ్లీ, దోశ వంటి అల్పాహారాల్లో చట్నీకి పల్లీలను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇక కొన్ని రకాల వంటల్లోనూ వేరుశెనగలను వేస్తుంటారు. వీటితో తీపి వంటకాలను కూడా చేస్తారు. అయితే వేరుశెనగలను పొట్టుతో సహా ఉడకబెట్టి రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం చేసేవారు, రోజూ శారీరక శ్రమ చేసేవారు, చిన్నారులకు ఉడకబెట్టిన పల్లీలు తక్షణ శక్తిని అందిస్తాయి. దీంతో అలసట, నీరసం తగ్గుతాయి. శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. మళ్లీ చురుగ్గా పనిచేస్తారు. అలసట రాదు.
2. సాయంత్రం సమయంలో జంక్ ఫుడ్ తినే బదులు వేరుశెనగలను ఉడికించి తింటే ఎంతో మంచిది. వీటి ద్వారా అనేక పోషకాలను, శక్తిని పొందవచ్చు. దాంతో వ్యాధులను నయం చేసుకోవచ్చు.
3. వేరుశెనగల్లో విటమిన్ ఇ, బి కాంప్లెక్స్ విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి స్త్రీ, పురుషుల్లో వచ్చే శృంగార సమస్యలను తగ్గిస్తాయి. సంతానం కలిగే అవకాశాలను పెంచుతాయి. అలాగే పిల్లల్లో కండరాల నిర్మాణం, శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయి. కనుక రోజూ ఒక కప్పు వేరుశెనగలను ఉడకబెట్టి తినాలి.
4. గర్భిణీలు రోజూ ఉడికించిన వేరుశెనగలను తినడం వల్ల అధిక మోతాదులో ఫోలిక్ యాసిడ్ లభిస్తుంది. ఇది బిడ్డ ఎదుగులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీంతో పుట్టే పిల్లల్లో లోపాలు రాకుండా ఉంటాయి.
5. వేరుశెనగల్లో మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. వీటి వల్ల



కండరాల నిర్మాణం జరుగతుంది. నిద్రలేమి సమస్య తగ్గుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

6. ఉడికించిన వేరుశెనగల్లో అధిక మోతాదులో కాల్షియం ఉంటుంది. కనుక దంతాలు, ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. పిల్లల్లో అయితే ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. వయస్సుకు తగిన ఎత్తు, బరువు పెరుగుతారు.
7. వేరుశెనగల్లో అమైనో యాసిడ్లు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టు రాలే సమస్యను తగ్గిస్తాయి. జుట్టు పొడవుగా పెరిగేలా చేస్తాయి.
8. అధిక బరువు తగ్గాలనుకునే వారికి చక్కని స్నాక్స్‌లా వేరుశెనగలు ఉపయోగపడతాయి. వీటిని తీసుకుంటే ఆకలి నియంత్రణలో ఉంటుంది. తద్వారా తినే ఆహారాన్ని తగ్గించుకోవచ్చు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది.

వేరుశెనగలను తినడం మంచిదే అయినప్పటికీ అధికంగా తింటే గ్యాస్ ట్రబుల్ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది వరకే గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు వీటిని తక్కువ మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. మిగిలిన ఎవరైనా సరే రోజు ఉడకబెట్టిన వేరుశెనగలను ఒక కప్పు మోతాదులో ఉదయం లేదా సాయంత్రం స్నాక్స్ సమయంలో తింటే చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు.

# దోమలను క్షణాల్లో మాయం చేసే అద్భుతమైన చిట్కా



దోమల బెడద కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. దోమలు కనపడగానే అందరు మస్కిటో కొయిల్స్ వెంట పడతారు. వాటి వలన కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మన ఇంటిలో సులభంగా అందుబాటులో ఉండే కొన్ని వస్తువులను ఉపయోగించి దోమలను ఇంటి నుండి తరిమి కొట్టవచ్చు. దీని కోసం పెద్దగా ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. అన్ని మనకు అందుబాటులో ఉండేవే. దోమలు కుట్టాయంటే దద్దుర్లు వచ్చి నొప్పి మంట వంటివి వస్తాయి. దీని కోసం ఒక పొడిని తయారుచేసుకోవాలి. వేపాకులను ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. వేపాకుల పొడి మార్కెట్ లో కూడా దొరుకుతుంది. కానీ ఇంటిలో తయారుచేసుకుంటేనే మంచిది. ఒక బౌల్ లో 2 స్పూన్ల వేపాకుపొడి, ఒక స్పూన్ ఉప్పు, అరస్పూన్ అవాల పొడి, ఒక కర్పూరం బిళ్ళను పొడిగా చేసి వేసి కలిపి ఈ పొడిని నిల్వ చేసుకోవచ్చు. మట్టి మూకుడులో బొగ్గులతో నిప్పులను తయారుచేసి దానిలో తయారుచేసుకున్న పొడిని వేస్తే పొగ వస్తుంది. ఈ పొగకు దోమలు పోతాయి. చాలా తక్కువ ఖర్చుతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా దోమలను తరిమికొట్టవచ్చు. ఈ చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.

# ఉదయం బ్రేక్ ఫాస్ట్‌గా ఓట్స్ మంచిదా.. కార్న్ మంచిదా..?

ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా రకరకాల ఐటమ్స్ ఉంటాయి. అందులో ఎవరికి నచ్చినవి వారు తింటారు. మరికొంతమంది బిజీ షెడ్యూల్ కారణంగా లేదా సమయం లేకపోవడం వల్ల టిఫిన్ కూడా మిస్ చేస్తారు. ఇది అస్సలు మంచిది కాదు. దీనివల్ల విపరీతమైన బరువు పెరుగుతారు. అయితే బ్రేక్‌ఫాస్ట్‌గా కూడా హెవీ కేలరీలు ఉన్న ఆహారాలు తింటే ఏం ప్రయోజనం ఉండదు. లైట్‌ఫుడ్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. అందులో రెండు ఆహారాలు పోటీ పడుతాయి. ఒకటి కార్న్, రెండోది ఓట్స్. ఈ రెండిటిలో ఏది మంచిదో తెలుసుకుందాం. కార్న్ ఫ్లేక్స్: దీనిని మొక్కజొన్న నుంచి తయారుచేస్తారు. 100 గ్రా కార్న్ ఫ్లేక్స్‌లో 0.4 గ్రా కొవ్వు, 84 గ్రా పిండి పదార్థాలు, 7.5 గ్రా ప్రోటీన్, 1.2 గ్రా ఫైబర్, 2% కాల్షియం మొత్తం 378 కేలరీలు ఉంటాయి. వోట్స్: 100 గ్రా ఓట్స్‌లో 10.8 గ్రా కొవ్వు, 26.4 గ్రా ప్రోటీన్, 16.5 గ్రా ఫైబర్, 103 గ్రా పిండి పదార్థాలు, 8% కాల్షియం మొత్తం 607 కేలరీలు ఉంటాయి. కార్న్‌ఫ్లేక్స్‌లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది గుండెకు చాలా ఆరోగ్యకరమైనది. మీరు పాలలో కార్న్ ఫ్లేక్స్ వేసుకొని తింటే శరీరానికి ప్రోటీన్ పుష్కలంగా అందుతుంది. బరువు తగ్గే వారికి ఇది బెస్ట్ బ్రేక్ ఫాస్ట్. తక్కువ కేలరీలు ఉన్నందున బరువు తగ్గడంలో ప్రయోజనం ఉంటుంది. ఇక మీరు అల్పాహారంలో ఓట్స్ తింటే మీకు ఎక్కువసేపు ఆకలి అనిపించదు. కడుపు నిండుగా ఉంటుంది. ఓట్స్ కూడా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఓట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది ఇది జీవక్రియ రేటును వేగవంతం చేస్తుంది. దీనిలో తక్కువ కొలెస్ట్రాల్ కారణంగా ఇది రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది. గుండెకు సహాయపడుతుంది.



# భారత క్రికెట్ చరిత్రలో మరుపురాని జ్ఞాపకం

**-1983లో క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన భారత్**
**-తొలి ప్రపంచకప్ సాధించి నేటికి 40 ఏళ్లు**



జూన్ 25, 1983.. భారత క్రికెట్ చరిత్రలో ఈ తేదీ ఒక సంచలనం. భారత క్రికెట్ అభిమానులకు ఒక మరుపురాని జ్ఞాపకం. సరిగ్గా ఇదే తేదీన 40 ఏళ్ల కిందట కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు లార్డ్స్ మైదానంలో ఒక అద్భుతాన్ని ఆవిష్కరించింది. అభేద్యమైన వెస్టిండీస్ జట్టును ఫైనల్‌లో మట్టికరిపించి.. ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది. మొట్టమొదటి విశ్వ క్రికెట్ కిరీటాన్ని స్వదేశానికి సగర్వంగా తీసుకొచ్చింది. 40 వసంతాల కిందటి ఈ అద్భుత విజయమే.. భారత క్రికెట్‌ను సమూలంగా మార్చివేసిందని చెప్పవచ్చు. ఈ ప్రపంచకప్ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారతదేశ ఉనికిని బలంగా చాటింది. భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఘట్టమిది. ఎలాంటి అంచనాలు లేకుండానే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన కపిల్ సేన అద్భుతమైన ఆటతీరుతో 17 రోజుల్లో చరిత్రను తిరగరాసి జగజ్జేతగా నిలిచింది. ఆ విజయంతోనే దేశంలో క్రికెట్ దశ మారి యువతను క్రికెట్ బ్యాట్ వైపు మళ్లేలా చేసింది. 1975లో జరిగిన తొలి ప్రపంచకప్‌లో భారత్ 3 మ్యాచ్‌లలో ఒకటే, అదీ ఎవరూ పట్టించుకోని ఈస్ట్ ఆఫ్రికాపై గెలిచింది. ఆ తరువాత 1979లో జరిగిన రెండో ప్రపంచకప్‌లో ఆ విజయం కూడా దక్కకుండా ఇంటి బాట పట్టింది. వరల్డ్‌కప్‌లు మినహాయించి అప్పటి వరకు కేవలం 10 వన్డే సిరీస్‌లే ఆడిన భారత్ సొంతగడ్డపై 2 మాత్రమే గెలిచి, మిగతా 8 ఓడింది. ఇలాంటి నేపథ్యంతో బరిలోకి దిగిన 1983 ప్రపంచకప్‌లో అడుగుపెట్టింది. కపిల్‌దేవ్ బృందంపై ఎలాంటి అంచనాలు లేవు. అయితే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారనే సామెతనే నిజం చేస్తూ, అందరి లెక్కలను తలకిందులు చేస్తూ తుదిపోరుకు భారత్ అర్హత సాధించింది. అప్పటికే రెండుసార్లు ప్రపంచకప్ నెగ్గి జోరుమీదున్న వెస్టిండీస్‌తో భారత జట్టు తొలి మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. మైదానంలో దిగాక కపిల్ డెవిల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. అప్పటి వరకు తూర్పుఆఫ్రికా వంటి చిన్న జట్టుపై తప్ప ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని భారత్.. వెస్టిండీస్‌పై ఘనవిజయం సాధించడం మన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.అదే ఊపులో రెండో మ్యాచ్‌లో జింబాబ్వేను ఓడించిన కపిల్ సేన తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. అయినా వెరవక ఆ తరువాత జింబాబ్వేపై అద్భుత విజయం సాధించింది. 17 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును కపిల్ దేవ్ 138 బంతుల్లో 175 నాటౌట్; 16 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టి ఒంటి చేత్తో ఒడ్డున పడేశాడు. ఆ గెలుపుతో స్ఫూర్తి పొందిన భారత్.. చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచేసి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి తొలిసారి వరల్డ్ కప్ లో ఫైనల్ కు చేరింది టీమ్‌ఇండియా. జూన్ 25న జరిగిన ఫైనల్లో అద్భుతాన్ని ఆవిష్కరించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన కపిల్ సేన ప్రత్యర్థి ముందు స్వల్ప లక్ష్యాన్నే ఉంచినా స్ఫూర్తిదాయక బౌలింగ్‌కు తోడు కపిల్ ఫీల్డింగ్ విన్యాసాలతో విశ్వవిజేతగా నిలిచింది. విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్‌ను దాదాపు 20 అడుగుల దూరం వెనక్కి పరిగెడుతూ కపిల్ దేవ్ అందుకోవడంతో స్టేడియం మారుమోగిపోయింది. ముందుగా బ్యాటింగ్ చేసి 183 పరుగులకే కుప్పకూలడంతో ఇక ఆశలు లేకపోయాయి. కానీ కపిల్ డెవిల్స్ మాత్రం తమపై నమ్మకం కోల్పోలేదు. తమ సర్వశక్తులూ ఒడ్డి వెస్టిండీస్ జట్టును 140 పరుగులకే ఆలౌట్ చేసింది. 43 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచి విశ్వవిజేతగా నిలిచిన క్షణాన లార్డ్స్ మైదానం భారత అభిమానుల హోరుతో ఊగిపోయింది.

# ఐర్లాండ్‌తో టీ20 సిరీస్.. టీమిండియా స్టార్ బౌలర్ రీ ఎంట్రీ!



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలోనే మైదానంలో అడుగుపెట్టనున్నాడు. ఐర్లాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌తో బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.కాగా వెస్టిండీస్ టూర్ తర్వాత భారత జట్టు ఐర్లాండ్ పర్యటన వెళ్లనుంది.మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆతిథ్య ఐర్లాండ్‌తో టీమిండియా తలపడనుంది. ఈ సిరీస్ ఆగస్టులో జరగనుంది. అయితే ఈ ఏడాది ఆగస్టు ఆఖరిలో ఆసియాకప్ జరగనుండడంతో.. భారత ద్వితీయ శ్రేణి జట్టు వెళ్లే ఛాన్స్ ఉంది. ఈ జట్టుతో పాటు బుమ్రాను కూడా ఐర్లాండ్‌కు పంపాలని భారత జట్టు మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.కాగా వెన్ను గాయం నుంచి కోలుకున్న బుమ్రా.. ప్రస్తుతం నెషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. అతడిని వన్డే వరల్డ్‌కప్ సమయానికి సిద్ధం చేసే పనిలో భారత జట్టు మెనెజ్‌మెంట్ పడింది. ఈ క్రమంలో వీలైనంత వేగంగా బరిలోకి దించాలని మెనెజ్‌మెంట్ భావిస్తోంది. కాగా గతేడాది సెప్టెంబర్ నుంచి బుమ్రా జట్టుకు దూరంగా ఉన్నాడు.

# వందకు పైగా టెస్టులు ఆడాడు.. మీరు ఇచ్చే గౌరవం ఇదేనా?



వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ భారత జట్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఈ సిరీస్‌కు వెటరన్ ఆటగాడు ఛతేశ్వర్ పుజారాను పక్కన పెట్టడం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.అతడి పట్ల సెలక్టర్లు వ్యవహరించిన తీరును చాలా మంది మాజీలు తప్పుబడున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్లో చాలా మంది ఆటగాళ్లు విఫలమైనప్పటికి.. పుజారా ఒక్కడినే బలిపశువును చేయడం సరికాదు అని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ సైతం విమర్శించాడు.తాజాగా భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా పుజారాకు మద్దతుగా నిలిచాడు. పుజారా వంటి అనుభవం ఉన్న ఆటగాడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు.”విండీస్‌తో టెస్టులకు ఛతేశ్వర్ పుజారాను ఎంపిక చేయకపోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. అతడు భారత జట్టుకు వెన్నెముక వంటి వాడు. చాలా మ్యాచ్‌ల్లో భారత జట్టుకు అద్భుతమైన విజయాలు అందించాడు. అతడిని జట్టు నుంచి తప్పించకుండా కేవలం విశ్రాంతి మాత్రమే ఇచ్చారని నేను ఆశిస్తున్నాను. ప్రస్తుత భారత టెస్టు జట్టులో మిగితా బ్యాటర్లు సగటు కూడా అంతగా బాగోలేదు.అటువంటి అప్పుడు పుజారా ఏం తప్పు చేశాడు. ఎంత పెద్ద ఆటగాడైనా ఆడకపోతే పుజారా లాగే జట్టు నుంచి తప్పించాలి. సెలక్టర్లు అలా చేయగలరా? మీరు పుజారాను కీలక ఆటగాడిగా పరిగణించకపోతే.. మిగితా ఆటగాళ్లు కూడా అంతకన్న తక్కువే.పుజారా కెరీర్ గురించి మనం ఎప్పుడూ ప్రశ్నించకూడదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి విదేశీ గడ్డలపై భారత జట్టుకు ఎన్నో చారిత్రాత్మక విజయాలు అందించాడు. అతడు 100కు పైగా టెస్టులు ఆడాడు. అటువంటి వ్యక్తి మీరు ఇలా చేయడం సరికాదు. అతడికి సరైన గౌరవం ఇవ్వాలి” అని భజ్జీ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు

# కోహ్లి లేకుంటే అసలు జట్టులోకి వచ్చేవాడినే కాదు.. ధోని వాస్తవమేమిటో కళ్లకు కట్టాడు: యువీ

టీమిండియా స్టార్ యువరాజ్ సింగ్ పలు చిరస్మరణీయ విజయాల్లో భాగమయ్యాడు. అండర్-19 వరల్డ్‌కప్ మొదలు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్-2007, వన్డే వరల్డ్‌కప్-2011 టోర్నీల్లో భారత్ గెలుపులో తన వంతు పాత్ర పోషించాడు.ముఖ్యంగా 2007లో ఒకే ఓవర్లో యువీ ఆరు సిక్సర్లు బాదిన ఫీట్‌ను క్రికెట్ అభిమానులు అంత తేలికగా మర్చిపోలేరు. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ ఈవెంట్‌లోనూ యువీ తన అద్భుత ఆట తీరుతో అభిమానులకు వినోదం పంచాడు.అంతా సవ్యంగా సాగుతోందనుకున్న సమయంలో క్యాన్సర్ రూపంలో యువీ కెరీర్‌కు బ్రేక్ పడింది. మహమ్మారి బారిన పడినప్పటికీ ఆత్మవిశ్వాసం సడలనివ్వని యువరాజ్.. క్రమక్రమంగా కోలుకున్నాడు. అంతేకాదు 2017లో టీమిండియా తరఫున రీ ఎంట్రీ ఇచ్చాడు. అప్పటికి విరాట్ కోహ్లి కెప్టెన్‌గా ఉన్నాడు.ఇదిలా ఉంటే.. 2019 వరల్డ్‌కప్‌లో ఆడాలని యువీ భావించినప్పటికీ సెలక్టర్లు అతడికి మొండిచేయి చూపారు. ఈ నేపథ్యంలో అదే ఏడాది జూన్ 10న యువరాజ్ అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాల గురించి గతంలో న్యూస్18 ఇంటర్వ్యూలో మాట్లాడిన యువీ పంచుకున్న ఆసక్తికర విషయాలను నెటిజన్లు తాజాగా తెరమీదకు తెచ్చారు.పునరాగమనంలో కోహ్లి తనకు పూర్తి మద్దతుగా నిలిచాడని.. అదే విధంగా మహేంద్ర సింగ్ ధోనితో తన అనుబంధం ఎలా ఉండేదో వివరించాడు. ఈ మేరకు.. “నేను తిరిగి జట్టులోకి వచ్చినపుడు విరాట్ కోహ్లి నాకు అండగా నిలబడ్డాడు. ఒకవేళ తన సహకారమే గనుక లేకుండా నేనసలు జట్టులోకి వచ్చేవాడినే కాదు.అదే సమయంలో ధోని నాకు వాస్తవాలేమిటో కళ్లకు కట్టినట్లు చూపాడు. 2019 ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలో సెలక్టర్లు నా పేరును పరిశీలించడం లేదన్న నిజాన్ని ధోని నాకు చెప్పాడు” అని యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు.2011 ప్రపంచకప్ టోర్నీ నాటి పరిస్థితుల గురించి చెబుతూ.. “ధోనికి నాపై నమ్మకం ఎక్కువ. ప్రతిసారి.. “నువ్వే నా ప్రధాన ప్లేయర్‌వి.. గుర్తుపెట్టుకో” అని చెప్పేవాడు. కానీ 2015 ప్రపంచకప్ నాటికి పరిస్థితులు మారిపోయాయి.నేను ఎవరినీ వేలెత్తిచూపాలని అనుకోవడం లేదు. కెప్టెన్‌గా ఒక్కోసారి కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదు. సారథిగా ఉన్నపుడు జట్టు ప్రదర్శన మొత్తానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతిసారి తమను తాము సమర్థించుకునే అవకాశం ఉండదు” అని యువీ నర్మగర్భ వ్యాఖ్యలు చేశాడు.కాగా ధోని వల్లే తన కుమారుడి కెరీర్ నాశనమైందంటూ యువీ తండ్రి యోగ్‌రాజ్ గతంలో ఆరోపించిన విషయం తెలిసిందే.

# అతడిని తీసుకోకపోవడానికి కారణమేంటో చెప్పాల్సిందే: టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్



జులై 12 నుంచి విండీస్ పర్యటన ప్రారంభం కానుంది. రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లను ఆడనుంది.ఇప్పటికే టెస్టు, వన్డే సిరీస్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకకటించింది. అయితే, టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులోకి దేశవాళీ నాణ్యమైన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వకపోవడంపై విమర్శలు వచ్చాయి. మరీ ముఖ్యంగా సర్ఫరాజ్ ఖాన్ 79.65 సగటుతో డొమిస్టిక్ క్రికెట్‌లో అదరగొట్టాడు. ఈ క్రమంలో అతడిని ఎంపిక చేయకపోవడంపై టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా స్పందించాడు. అతడిని తీసుకోకపోవడానికిగల కారణాలను సెలక్షన్ కమిటీ వెల్లడించాలన్నాడు. టీమ్ ఎంపికపై తన యూట్యూబ్ ఛానల్‌లో చోప్రా విశ్లేషించాడు.”గత మూడేళ్లుగా సర్ఫరాజ్ గణాంకాలను ఓ సారి చూడండి. అతడు ఇంకేం చేయాలి?డొమెస్టిక్‌లో ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తున్నాడు. అతడిని ఎంపిక చేయకుండా ఏం సందేశం ఇస్తారు? ఇది చాలా కీలకమైన ప్రశ్న. ఒకవేళ ఇతర కారణం ఉంటే అదేంటో ప్రజలకు చెప్పాలి. సర్ఫరాజ్ ఖాన్ ప్రదర్శనలో ఫలానా విషయం నచ్చలేదని వెల్లడించాలి. అతడిని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదో చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది. ఒకవేళ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ పరుగులకు విలువ లేకపోతే.. వదిలేయండి” అని చోప్రా వ్యాఖ్యానించాడు.వెస్టిండీస్ పర్యటనకు జట్టు ఎంపికపై వసీం జాఫర్ పెట్టిన ట్వీట్ వైరల్‌గా మారింది. ట్వీట్‌లోని అంశాలివీ..

1. నలుగురు ఓపెనర్ల అవసరం ఏంటి? దానికి బదులుగా సర్ఫరాజ్ ఖాన్‌ను తీసుకుంటే మిడిలార్డర్‌లో అక్కరకొస్తాడు. దేశవాళీలో నిలకడైన ఆటతీరు ప్రదర్శించాడు.
2. ఈశ్వరన్, పంచల్ కూడా రంజీ ట్రోఫీలోనూ, భారత్ ం జట్టు తరఫున రాణించారు. చాలా రోజులుగా టెస్టుల్లోకి వచ్చేందుకు ఎదురు చూస్తున్నారు. అయితే, వారు ఐపీఎల్ ఆడలేదు. అందుకే వారిని పరిగణనలోకి తీసుకోలేదా? రుతురాజ్ ముందుకు ఎలా వచ్చాడు?
3. షమీకి విశ్రాంతి ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. దాదాపు నెల రోజులపాటు విరామం వచ్చినప్పటికీ విశ్రాంతి ఇచ్చారు. అతడి ఫామ్‌ను బట్టి తప్పకుండా జట్టులో ఉండాల్సిన బౌలర్.

సంజూకు మంచి అవకాశం: ఇర్ఫాన్

రోడ్డు ప్రమాదానికి గురైన రిషభ్ పంత్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. వికెట్ కీపర్‌గా విండీస్ పర్యటనకు ఎంపికైన సంజూ శాంసన్ మరింతకాలం వన్డే క్రికెట్ ఆడే అవకాశం ఉందని భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ట్వీట్ చేశాడు. “పంత్ ఇంకా రికవరీ అవుతూనే ఉన్నాడు. సంజూ శాంసన్‌కు వన్డే క్రికెట్‌లో మరింతకాలం కొనసాగేందుకు మంచి అవకాశం వచ్చింది. మిడిల్‌ఆర్డర్‌లో కీలకంగా మారతాడు. విండీస్‌తో సిరీస్‌లో రాణిస్తాడనే నమ్మకం ఉంది” అని పోస్టు పెట్టాడు.

# రాబిన్‌సన్‌కు విరాట్ ట్రీట్‌మెంట్.. యాషెస్‌లోనూ ఇవ్వాలంటున్న ఆసీస్ ఫ్యాన్స్!





యాషెస్ సిరీస్ తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.అయితే, చివరి రోజు ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజాను ఉద్దేశించి ఇంగ్లాండ్ పేసర్ ఓలీ రాబిన్‌సన్ స్లెడ్జ్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. మ్యాచ్ అనంతరం ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ సహా ఇతర ఆటగాళ్లపైనా రాబిన్‌సన్ అనుచిత వ్యాఖ్యలు చేసి హాట్ టాపిక్‌గా మారాడు. ఈ క్రమంలో రెండేళ్ల కిందట టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, రాబిన్‌సన్ మధ్య జరిగిన వ్యవహారం తాజాగా వైరల్ అయింది. యాషెస్‌లోనూ ఓలీ రాబిన్‌సన్‌కు విరాట్ ట్రీట్‌మెంట్‌ను ఇవ్వాలని ఆసీస్ అభిమానులు ఆశిస్తున్నారు.రాబిన్‌సన్ ప్రతిసారి తన నోటికి పని చెబుతూనే ఉంటాడు. రెండేళ్ల కిందట భారత్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన టెస్టు సిరీస్‌లోనూ ఆటగాళ్ల మధ్య వాడీవేడీ వాతావరణం నెలకొంది. విరాట్ కోహ్లీ నాయకత్వంలోని భారత్ 2021లో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆడింది. భారత బ్యాటింగ్ సమయంలో విరాట్‌తో సహా ఇతర బ్యాటర్లను ఉద్దేశించి రాబిన్‌సన్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అయితే, మైదానంలో దూకుడుగా ఉండే కోహ్లీ వద్ద అలాంటి పప్పులేమీ ఉడకవు కదా.. ఈసారి రాబిన్‌సన్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతడిని టార్గెట్ చేస్తూ విరాట్ కామెంట్లు చేశాడు.

’కమాన్ రాబిన్‌సన్. ఇవాళైనా నీ ఖాతాను తెరుస్తావా..?’

’నీ ఇన్నింగ్స్ మరీ బోరింగ్ ఉండేలా ఉంది?’

’టెస్టు మ్యాచ్‌లో ఎలా రాణిస్తావు?’ అని రాబిన్‌సన్‌ను ఉద్దేశించి విరాట్ వ్యాఖ్యలు చేశాడు.రాబిన్‌సన్ బ్యాటింగ్‌కు వచ్చేసరికి భారత బౌలర్ సిరాజ్ హ్యాట్రిక్ మీద ఉన్నాడు. ఆ తర్వాత బంతిని షార్ట్‌పిచ్‌గా వేసినప్పటికీ రాబిన్‌సన్ అడ్డుకున్నాడు. అప్పుడు రాబిన్‌సన్ వైపు సిరాజ్ చూపులు ఆకట్టుకున్నాయి.




## ఆ చెడ్డ అలవాటు లేదన్న స్టార్ కిడ్



యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలు శృతిహాసన్ హీరోయిన్ గా వరుస సినిమాల్లో నటిస్తున్న విషయం తెల్సిందే. కెరీర్ ఆరంభం నుండి కూడా తాను ఓ స్టార్ కిడ్ అన్నట్లుగా కాకుండా బ్యాక్ గ్రౌండ్ ఏమీ లేని హీరోయిన్ గానే కెరీర్ ను కొనసాగిస్తూ వచ్చింది. తన సినిమాల విషయం లో కమల్ ఇన్వాల్వ్మెంట్ లేకుండా చూసుకుంటుంది.హీరోయిన్ గా శృతి హాసన్ కెరీర్ మొదట్లో కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొన్నా కూడా ఇప్పుడు అంతా బాగానే ఉంది. తెలుగు తో పాటు హిందీ మరియు తమిళం లో కూడా వరుసగా ఈ అమ్మడు సినిమాలు చేస్తూ దుసుకు పోతుంది. శృతి హాసన్ ను చూసిన కొందరు సోషల్ మీడియా లో రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉంటారు.శృతి కి చాలా చెడు అలవాట్లు ఉంటాయి అని.. ఆమె ఆల్కహాల్ తీసుకుంటుంది.. సిగరెట్ తాగుతుందని అనుకుంటారు. కానీ ఆమె అలాంటిది కాదని పలు సందర్భాల్లో ఆమె సన్నిహితులు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆమె స్వయంగా తనకు అలాంటి అలవాటు లేదు అన్నట్లుగా క్లారిటీ ఇచ్చింది.ఇటీవల సోషల్ మీడియా లో అభిమానులు అడిగిన ప్రశ్నల కు సమాధానాలు చెప్పింది. ఆ సందర్భంగా ఒక నెటిజన్ మీకు ఆల్కహాల్ అలవాటు ఉందా అంటూ ప్రశ్నించాడు. అందుకు శృతి హాసన్ స్పందిస్తూ... నాకు మధ్యం తాగే అలవాటు లేదు.. అలగే డ్రగ్స్ కూడా నాకు అలవాటు లేదు అన్నట్లుగా పేర్కొంది.ఇక శృతి హాసన్ సినిమాల విషయానికి వస్తే.. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా కేజీఎఫ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న సలార్ సినిమా లో ఈమె నటిస్తోంది. అంతే కాకుండా హిందీ లో మరియు ఇతర భాషల్లో ఈమె నటిస్తూ ఉంది. కొన్ని చర్చల దశలో ఉంటే కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి.

## ఆదిపురుష్.. ఆ విషయంలో సైఫ్ అదృష్టవంతుడే..!

బాహుబలి తర్వాత ప్రభాస్ ఇమేజ్ అమాతం పెరిగిపోయింది. ఆయనతో సినిమాలు చేయడానికి బాలీవుడ్ స్టార్స్ ఎగపడ్డారు. ఈ క్రమంలో ఆయన అన్నీ పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. కానీ ఆయన లక్ ఎలా ఉందో కానీ ఒక్క సినిమా కూడా హిట్ కావడం లేదు. సాహో రాధే శ్యామ్ పోయినా ఆదిపురుష్ హిట్ కావడం ఖాయమని అందరూ భావించారు. దాని కోసం ఆయన చాలానే కష్టపడ్డారు. కానీ ఫలితం లేకుండా పోయింది.ఆదిపురుష్ మూవీ విడుదలైనప్పటి నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి.సినిమా అసలు రామాయణంలా లేదని కొందరు విమర్శిస్తుంటే డైలాగులు బాలేవని కొందరు రావణాసురుడి అవతారం సరిగా లేదని ఇలా ఒకటేంటి చాలా కంప్లైంట్స్ ఉన్నాయి. అంతెందుకు ప్రభాస్ అసలు రాముడిగా బాలేదని కృతి సీతగా సెట్ అవ్వలేదని అన్నవారు కూడా ఉన్నారు. రావణాసురిగా సైఫ్ ని ఎలా ఎంచుకుంటారు అని కూడా ప్రశ్నించారు. ముఖ్యంగా డైరెక్టర్ డైలాగ్ రైటర్ ని అయితే ఏకిపారేశారు.ఈ ట్రోల్స్ అన్నీ మూవీ టీమ్ ని బాధపెట్టే ఉంటాయి. కానీ ఈ ట్రోల్స్ విమర్శలు ఏ మాత్రం పట్టించుకోకుండా అసలు అవేవీ ఎఫెక్ట్ చేయని ఓ వ్యక్తి ఉన్నాడు. ఆయనే సైఫ్ అలీఖాన్. నిజానికి ఆయన పాత్రపై ఎక్కువ విమర్శలు వచ్చాయి. కానీ అవేవీ ఆయనను ఎఫెక్ట్ చేయకపోవడం విశేషం. మూవీ ఆదిపురుష్ విడుదలైన కొన్ని రోజుల తర్వాత అతను లండన్లో కుటుంబ సెలవుల కోసం వెళ్లిపోయాడు.భార్య కరీనా కపూర్ కుమారులు తైమూర్ అలీ ఖాన్ జహంగీర్ అలీ ఖాన్లతో కలిసి సైఫ్ చక్కగా విహారయాత్రకు వెళ్లిపోయాడు. తన ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తునన ఫోటోలు సోషల్ మీడియాలోనూ వైరల్ అయ్యాయి. ఇక్కడ ఆయన పాత్రపై ఇంత మంది విమర్శలు చేస్తూ చిన్నపాటి మాటల యుద్ధం చేస్తుంటే ఆయన మాత్రం చక్కగా ఫ్యామిలీతో చిల్ అవుతుండటం విశేషం.దానికి కారణం లేకపోలేదు. సైఫ్ మూవీలో తనకు ఇచ్చిన పాత్రను సమర్థవంతంగా పోషించాడు. ఆ తర్వాత కనీసం ప్రమోషన్స్ లోనూ ఎక్కడా కనిపించలేదు. ఒకవేళ ప్రమోషన్స్ కి వచ్చి ఉంటే ఆయనకు డైరెక్ట్ గా విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చేదేమో.కానీ ఆయన మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లోనూ కనపడలేదు. మూవీపై నెగిటివ్ ఇంప్రెషన్ పడకూడదని ముందుగానే ఆయనను దూరంగా ఉంచారు. ఆయన కూడా కేవలం ప్రమోషన్స్ కే కాదు నెగిటివిటీ కి కూడా దూరంగా ఉండి ఎంజాయ్ చేస్తున్నారు.



# పాపం కీర్తి అంత ఇబ్బంది పడిందా..?



ప్రతి హీరోయిన్ ఇండస్ట్రీని ఏలేయాలి అనే కోరికతోనే కెరీర్ ని మొదలుపెడతారు. బడా స్టార్స్ అందరితోనూ నటించేయాలని అన్నీ బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టాలనే అనుకుంటారు. కానీ అది అందరికీ తీరదు. కొందరికి మాత్రమే సాధ్యమౌతుంది. అయితే కెరీర్ లో ఒక మంచి హిట్ పడిందంటే అందరి కళ్లు ఆ హీరోయిన్ పై పడతాయి. వెంటనే ఆఫర్లు క్యూలు కడతాయి. కానీ పాపం కీర్తి సురేష్ విషయంలో మాత్రం అంతా రివర్స్ అయ్యిందట.కీర్తి కెరీర్ లో మహానటి ది బెస్ట్ సినిమా అని చెప్పొచ్చు. ఆ సినిమాలో ఆమె నటకు ప్రశంసల వర్షం కురిసింది. నిజంగా సావిత్రే వచ్చి నటించిందా అన్నట్లు కీర్తి తన నటనతో ఆకట్టుకుంది. అసలు ఈ సినిమా లో కీర్తి నటించింది అనే కంటే జీవించింది అని చెప్పొచ్చు. అంతలా ఆమె నటన అందరినీ ఆకట్టుకుంది. ఆమెకు ఈ సినిమాకిగాను ఉత్తమ నటిగా జాతీయ అవార్డు కూడా అందుకుంది.నిజానికి ఈ మూవీ తర్వాత కీర్తికి ఆఫర్లు క్యూ కట్టాల్సింది. కానీ రివర్స్ జరిగిందట. మహానటి తర్వాత దాదాపు ఆరు నెలలు కీర్తి ఖాళీగానే ఉందట. ఎలాంటి ఆఫర్లు రాలేదట. ఆ తర్వాత కొన్ని ఆఫర్లు వచ్చినా అన్నీ మహిళా ఆధారిత సినిమాలే వచ్చాయట.చేతిలో డబ్బులు లేక ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కొన్ని సినిమాలు చేయాల్సి వచ్చిందని కానీ ఇప్పుడు మళ్లీ అంతా బాగుందని మంచి ఆఫర్లు వస్తున్నాయని చెప్పింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని తెలియజేయగా పాపం కీర్తి అంత ఇబ్బంది పడిందా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.కొన్ని సినిమాలు ఒప్పుకోవాల్సి వచ్చింది అని ఆమె చెప్పింది కానీ ఆ సినిమా పేర్లు చెప్పడానికి ఇష్టపడలేదు. కానీ అవి పెంగ్విన్ మిస్ ఇండియా సినిమాలు అని స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఇవి ఓటీటీలో విడుదల కాగా పెద్దగా ఎవరినీ ఆకట్టుకోలేదు. చాలా ఫ్లాపులు ఆమెను వెంటాడు. చివరగా ఈ ఏడాది దసరా మూవీతో ఆమె ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అయ్యింది .కాగా ఆమె తాజాగా నాగ చైతన్య హీరోగా చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మూవీ తర్వలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. గీతా ఆర్ట్స్ నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక చిరంజీవితో కలిసి ఆమె నటించిన భోళా శంకర్ మూవీ విడుదలకు సిద్ధమైంది.

# స్ట్రైయిట్ సినిమాలొస్తున్నా ఆ రెండిటిపైనే అందరి గురి!!

'ఆదిపురుష్' అంచనాల ను అందుకోవడం లో తడబడింది. మొదటి వారం లోనే థియేట్రికల్ రన్ ముగించుకుని షాకిచ్చింది. బ్యాడ్ మౌత్ టాక్ .. వివాదాలు ఈ సినిమా లాంగ్ రన్ ని ముంచాయని విశ్లేషిస్తున్నారు. ఏదేమైనా ఆదిపురుష్ రన్ ముగింపు వాస్తవం. ఇంత లోనే ఈ వారాంతం లో తొమ్మిది కొత్త సినిమాలు థియేటర్లలో విడుదల కు సిద్ధమవుతున్నాయి. అయితే వీటిలో ఏది ఎలాంటి కంటెంట్ ఉన్న సినిమానో ప్రజల కు ఇంకా పూర్తిగా తెలీదు. ఒకట్రెండ్ సినిమాలు మాత్రమే ప్రచారం పరంగా ముందంజలో ఉండగా మిగతావి వచ్చి వెళతాయని అర్థమవుతోంది.శివ కందుకూరి కథానాయకుడిగా నటించిన 'మను చరిత్ర' ట్రైలర్ 'అర్జున్ రెడ్డి' వైబ్స్ ని గుర్తుకు తేవడంతో జనం లో కొంత ఆసక్తి నెలకొంది. ఇందులో అందాల కథనాయిక మేఘా ఆకాష్ నటించారు. అత్తారింటికి దారేది నిర్మాత ఃూఔ ప్రసాద్ సైకలాజికల్ థ్రిల్లర్ 'అస్విన్స్'ని అందిస్తున్నారు. ఇందు లో పాపులర్ నటులెవరూ లేరు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో భీమదేవరపల్లి బ్రాంచ్ విడుదల కు సిద్ధమవుతోంది. అంతగా సుపరిచితం కాని తారాగణంతో మరో మూడు లేదా నాలుగు సినిమాలు కూడా విడుదల క్యూలో ఉన్నాయి. కానీ వేటికీ సరైన ప్రచారం లేదు.సినిమా రిలీజ్ ముందు సరైన ప్రచార వ్యూహం ఎవరికైనా అవసరం. కానీ చాలామందికి సినిమా నిర్మాణం పూర్తయే సరికి ప్రచార బడ్జెట్ మిగలదు. దీనికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం కూడా ఒక సమస్య. దీంతో రిలీజ్ అయినా కానీ అవి ప్రజల కు తెలియవు. ఇలాంటి సినిమాలు ప్రైమ్ ఏరియా థియేటర్లలో విడుదల కావు కాబట్టి అసలే వీటిని పట్టించుకునేవాళ్లు ఉండరు. కానీ ఈ స్థితిలో మార్పు రావాల్సి ఉంది. నవతరం నిర్మాతలు వ్యూహాత్మక ప్రచారపు ఎత్తుగడల్ని అనుసరించగలగాలి.ఓ వైపు ఇన్ని సినిమాలు విడుదలవుతున్నా హాలీవుడ్ నుంచి వస్తున్న ఓ రెండు సినిమాల పై ప్రజల మనసు మళ్లింది. జూన్ ముగింపును పట్టించుకోకుండా జూలైలో వస్తున్న ఈ రెండు సినిమాల కోసం అంతా ఆసక్తిగా వేచి చూస్తున్నారు. దీనికి కారణం వాటి ట్రైలర్లు .. విజువల్ నాణ్యత. ఎంపిక చేసుకున్న కథాంశాలు. డైరెక్టర్ల స్థాయి..భారీ విజన్. ఆ రెండు సినిమాలు ఏవి అంటే? టామ్ క్రూజ్ - మిషన్ ఇంపాజిబుల్ డెడ్ రికనింగ్- 1 .. క్రిస్టోఫర్ నోలన్ .. ఓపెన్ హైమర్ కేవలం వారం గ్యాప్ లో విడుదల కు రెడీ అవుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇద్దరు హేమాహేమీల సినిమాలు ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టి పడేయడం ఖాయమని తేలింది. ఎంఐ చిత్రం భారీ యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యం లో గగుర్పొడిచే విన్యాసాలతో కట్టి పడేయనుంది. ఇప్పటికే ట్రైలర్ అంతర్జాలాన్ని షేక్ చేసింది. మరో వైపు అణుబాంబ్ విస్ఫోటనం.. సైంటిస్ట్ బయోగ్రఫీ నేపథ్యం లో రూపొందించిన ఓపెన్ హైమర్ ట్రైలర్ కూడా భారీ అంచనాల ను పెంచింది. ఈ రెండు భారీ బడ్జెట్ చిత్రాలు కేవలం ఒక వారం గ్యాప్ లో విడుదలవుతుండడంతో ఇరువురి నడుమా క్లాష్ తప్పదని థియేటర్ల పరంగా సమస్యను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఊహిస్తున్నారు.క్రిస్టోఫర్ నోలన్ పూర్తిగా ఎఓంచీ లార్జ్ ఫార్మాట్ కెమెరా లతో 'ఓపెన్ హైమర్'ను చిత్రీకరించాడు. 2022 ప్రారంభంలో విడుదలైన ఓఎ 7 కంటే ముందే ఈ చిత్రం రిలీజ్ తేదీని యూనివర్సల్ పిక్చర్స్ ప్రకటించింది. టామ్ క్రూజ్ మిషన్ ఇంపాజిబుల్ - డెడ్ రెకనింగ్ పార్ట్ 1 జూలై 12న... నోలాన్ ఓపెన్ హైమర్ జూలై 21న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇతర సినిమాల కంటే ఈ రెండిటి పైనే ప్రజలందరి గురి.








## రిహన్న మెడకు వాచ్.. దాని ధర తో లగ్జరీ విల్లా కొనచ్చు!



అమెరికన్ పాప్ సింగర్ నటి రిహన్న ప్రపంచం లో ఎంతో మంది పాప్ సింగర్స్ కోట్లమంది అభిమానుల ను సొంతం చేసుకున్నారు. తన అందంతో కోట్ల మంది అభిమానుల ను ఆకట్టుకున్న ఆమె... ఈ ఏడాది ఆమె పాడిన పాట ఆస్కార్ నామినేషన్ లో నిలిచింది.. కానీ చివరి నిమిషంలో టాలీవుడ్ మూవీ ఆర్ఆర్ఆర్ సినిమా లోని నాటు నాటు పాట కు ఆస్కార్ అవార్డు వచ్చింది.అయితే తన అందంతో ఎంతో మంది హృదయాల ను కొల్లగొట్టిన ఆమె.. సోషల్ మీడియా లో యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది ఈ అమ్మడు. మెడ కు ధరించిన ఓ వాచ్ ధరకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అసలు విషయం ఏమింటంటే... అమెరికన్ పాప్ సింగర్ రిహన్న ఎంతో ఫ్యాషన్ గా ఉండటమే కాదు.. అందాల ఆరబోత లో తన కు తానే సాటి. టాప్ లెస్ ఫోజులిస్తూ ప్రపంచవ్యాప్తంగా పబ్లీసిటీ తెచ్చుకున్న ఈ భామ ఓ ఫ్యాషన్ షోలో మెడ కు ధరించిన వాచ్ గురించి సోషల్ మీడియా లో తెగ వైరల్ అవుతుంది. రిహన్న ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ తో ఉంది.. ఆమె లూయిస్ విట్టన్ ఫ్యాషన్ తన భాయ్ ఫ్రెండ్ రాకీతో కలిసి కనిపించింది.ఈ సందర్భంగా ఆమె మెడ కు ధరించిన వాచ్ పై అందరి దృష్టి పడింది. కాగా రిహన్నా చిరకాల మిత్రుడు జాకబ్ అరబో ఈ అద్భుతమైన వాచ్ చోకర్ ని రూపొందించారు. సాధారణంగా ఎంత ఖరీదైన వాచీలు చేతికే పెట్టుకుంటాం. ఒక ఖరీదైన వాచీని మెడ కు చోకర్ లా ధరించడం ఇదే తొలిసారి అంటున్నారు. ఈ వాచీ లో ఎన్నో విశేషాలు దాగి ఉన్నాయి. ఇందులో మొత్తం 368 వజ్రాలు పొదిగారు.. 47 మిల్లీ మీటర్ల వైట్ గోల్డ్ బ్రిలియంట్ ఫ్లైయింగ్ టూర్ బిల్లన్ ని చోకర్ గా ధరించడానికి వీలుగా తయారు చేశారు. ఇంత క్రియేటివిటీ ఉన్న వాచీ విలువ దాదాపు రూ. 5.7 కోట్ల రూపాయలు అని తెలుస్తుంది. తమ కంపెనీ ఇన్ స్టా పేజీ లో రిహన్న వాచ్ తో ఉన్న ఫోటో ని పోస్ట్ చేసింది. వాచీ విలువ గురించి తెలిసి నెటిజన్లు నోరెళ్లబెడుతున్నారు. ఈ వాచ్ తో ఖరీదైన విల్లా కొనొచ్చు అంటున్నారు.

## బ్రో సినిమా పై ఫ్యాన్స్ గుస్సా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం సముద్రఖని దర్శకత్వంలో బ్రో మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ లో పవన్ కళ్యాణ్ కి సంబందించిన షూటింగ్ పార్ట్ మొత్తం కంప్లీట్ అయిపోయింది. ఆయన డబ్బింగ్ కూడా చెప్పేశారు. ప్రస్తుతం తేజ్ కి సంబందించిన కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. వీలైనంత వేగంగా కంప్లీట్ చేయడంపై సముద్రఖని దృష్టి పెట్టారు.జులై 28న చిత్రాన్ని రిలీజ్ చేయడానికి ముహూర్తం ఖరారు చేశారు. అయితే ఈ సినిమా రిలీజ్ కి ఇంకా 40 రోజులు మాత్రమే సమయం ఉంది. అయితే ఇప్పటి వరకు మూవీ నుంచి ఒక్క పోస్టర్ తప్ప ఎలాంటి అప్డేట్ రాలేదు. ఆ పోస్టర్ కూడా చాలా సింపుల్ గా ఉంది. ఈ సినిమా కాన్సెప్ట్ బేస్డ్ పోస్టర్ ఒక్కటి కూడా రిలీజ్ చేసే ప్రయత్నం చేయలేదు. ఇక టీజర్ గురించి ప్రస్తావన కూడా లేదు.ఈ నెల ఆఖరు లోపు టీజర్ వస్తుందని చెబుతున్న అఫీషియల్ గా కన్ఫర్మ్ కాలేదు. నిజానికి పవన్ కళ్యాణ్ సినిమాలు ఫస్ట్ లుక్ టీజర్ ట్రైలర్స్ ద్వారానే మార్కెట్ లోకి రీచ్ అవుతాయి. పవన్ కళ్యాణ్ ప్రమోషన్స్ లో పాల్గొనకపోయినా జనాలు ఆయన సినిమాలు ఎక్కువగా చూడటానికి కారణం చిత్రాల నుంచి వచ్చే అప్డేట్స్. ఆ అప్డేట్స్ కూడా లేకపోతే మూవీ పై పెద్దగా బజ్ క్రియేట్ కాదు.



## కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



ఎమ్మిగనూరు టౌన్ జూన్ 24 విభారె న్యూస్కర్ణాటక మధ్యాన్ని తరలిస్తున్న కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సెబ్ సి ఐ జయరామ్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక సెబ్ కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామానికి చెందిన ఎరుకల సుంకన్న, కడివెల్ల గ్రామానికి చెందిన బోయ సమరసింహారెడ్డి మోటార్ సైకిల్ పై సుమారు రూ 30,000 విలువ చేసే 480 టెట్రా ప్యాకెట్లు కర్ణాటక మధ్యాన్ని తరలిస్తుండగా మసీదుపురం వద్ద అరెస్టు చేసినట్లు సెబ్ సిఐ తెలిపారు ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సై సోమశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

- కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆందోళన.







ఎమ్మిగనూరు జూన్ 24 విభారె న్యూస్.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గంజిహల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం 11 సంవత్సరాల బాలిక పై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు.ఈ ఘటనకు పాల్పడిన వారిని సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వం డిమాండ్ చేశారు.కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితురాలిని వారిని పరామర్శించారు. భాదిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, రాము, శ్రీధర్, కోడుమూరు రాముడు, వీరన్న, ఉప్పర సంఘం జిల్లా నాయకులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.

ఏఐఎస్ఎఫ్ ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలి. ఏఐఎస్ఎఫ్

ఆదోని, జూన్ 24విభారె న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా ను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు :యు. దస్తగిరి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా టెక్నో , ఒలంపియాడ్ , ఐఐటి, జేఈఈ మెయిన్స్ , నీట్ , ఎంసెట్ తదితర కోచింగ్ పేరుతో విద్యార్థుల దగ్గర నుండి లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా వారి కళాశాలకు అనుబంధంగా హాస్టల్ అనుమతులు లేకపోయినా వేలాదిమంది విద్యార్థులతో హాస్టల్స్ ని నడుపుతున్నారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు కాషన్ డిపాజిట్ , దోబీ, పాకెట్ మనీ తదితర పేర్లతో ఫీజులు కట్టించుకుంటున్నారు . ప్రభుత్వం ప్రింట్ చేసిన పాఠ్య పుస్తకాలను కాకుండా కార్పొరేట్ కళాశాలలో సొంతంగా పబ్లికేషన్స్ ఏర్పాటు చేసుకుని 10 నుండి 15 వేల రూపాయలు వరకు పాఠ్య పుస్తకాలకు విద్యార్థుల నుండి కట్టించుకుంటున్నారు. కార్పొరేట్ కళాశాలలో పాఠశాలల్లో ఈ ఫీజులు దోపిడీ అరికట్టాలని, ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు:వీరేష్, రవి, రాజు, ప్రభాకర్, షబ్బీర్, రవికుమార్, మల్లి తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయండి.

అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.
ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ సునంద కు వినతిపత్రం అందజేత.
అధిక ఫీజులను అడ్డుకునేందుకు ఏఐఎస్ఎఫ్ గా ఆందోళనలకు సిద్ధం.
ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్



ఓర్వకల్, జూన్ 24విభారె న్యూస్ : కర్నూలు జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులను అరికట్టేందుకు ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓర్వకల్ మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఈ.ఓ) సునంద కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అధికమైందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను వసూళు చేయకుండా, విద్యాసంస్థల యజమాన్యాలే స్వయంగా ఫీజులు ప్రకటించుకొని ఇష్టానుసారంగా వేలాది రూపాయల వసూళ్ళ కు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలో ప్రవేశ ఫీజును మొదలుకొని,కాషన్ డిపాజిట్,దోబీ,పాకెట్ మనీ తదితర పేర్లతో ఫీజులు వసూళ్ళు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను రక్తం పీల్చే జలగల్ల గా పట్టి పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ ముద్రించిన పాఠ్య పుస్తకాలను కాకుండా కార్పోరేట్,ప్రైవేట్ సంస్థల వారు స్వయంగా ముద్రించిన పుస్తకాలనే కోనాలని దాదాపు 10 వేల 15 వేల రూపాయలకు వరకు వసూలు చేస్తూ, డబ్బులను దండుకుంటున్నారని ఆరోపించారు.వీటన్నింటినీ అరికట్టాల్సిన విద్యాశాఖాధికారులు మామూళ్ల మత్తులో మునిగి, చూసి, చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అడ్డుకట్ట వేస్తామని చెపుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క మాటలు,కేవలం మాటలకే పరిమితమయ్యాయని అన్నారు.కావున ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి అధిక ఫీజులను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన జిల్లా ఫీజుల రెగ్యులేషన్ కమిటీ(డిఎఫ్ఆర్ సి) ని సమావేశ పరిచి,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్టవేసి, ఫీజుల రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు పరచి,అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను విద్యాసంస్థ యొక్క నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలకు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు,వలి,అశోక్,అభి, నవదీప్,శేషాద్రి,గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న విజయవాడ లో జరుగు మహా ధర్నాకు తరలిరం





డిఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పిలుపు.
మహా ధర్నా వాల్పోస్టర్ విడుదల చేసిన రైతు సంఘం నాయకులు.

కర్నూలు, జూన్ 24విభారె న్యూస్ : కార్మిక కర్షక భవన్లో రైతు సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి .రామకృష్ణ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30 తేదీన విజయవాడలో జరుగు మహాధర్నాకు జిల్లా వ్యాప్తంగా రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు రైతుల నుండి రకరకాల ప్రాజెక్టుల పేరుతో ఆరు లైన్ల రోడ్డు నాలుగు లైన్ల రోడ్డు భూములు తీసుకొని తక్కువ నష్టం పరిహారం ఇస్తున్నారని న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని, గత సంవత్సరం అన్నగారు 2022లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి బీమా పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పి ఇంతవరకు చెల్లించకపోవడం సోచ నీయమని, పండిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అకాల వర్షాల వల్ల పంటల దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని రామకృష్ణ అన్నారు అదేవిధంగా సున్నా వడ్డీ పథకాన్ని ఆహార పంటలకు పదివేలు వాణిజ్య పంటలకు ఎకరాకు25000 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు అవకాశమున్న ప్రభుత్వము ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు నకిలీ విత్తనాలను అరికట్టి రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని రకాల విత్తనాలు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా సన్నా చిన్నకా రైతులు భూమిలేని నిరుపేదలు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు లేక ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని వెంటనే సాగు చేస్తున్న ప్రతి రైతుకు పట్టా ఇచ్చి కల్పించాలని డిమాండ్ చేశారు ఇటువంటి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే దానికోసం విజయవాడలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతున్నది ధర్నా కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని సమస్యలను ప్రభుత్వం తీసుకుపోయేందుకు జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు వాల్పోస్టర్ విడుదల చేసిన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు జి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి గిడ్డయ్య ఓంకార్ కౌలుట్లయ్య రాజు సోమేశ్ మద్దిలేటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా,ఏపీ.మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సీట్ల సంఖ్య పెంచాలి

ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. రియాజ్ డిమాండ్



నంద్యాల మా ప్రతినిధి జూన్ 24 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా కేంద్రంలో డి.యి.ఓ కార్యాలయంలో కస్తూరిబా,ఏపీ.మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సీట్ల సంఖ్య పెంచాలని అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలని కోరుతూఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్. రియాజ్ శనివారం నాడు డి.యి.ఓ సుధాకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. రియాజ్ మాట్లాడుతూ కస్తూరిబా, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సీట్ల సంఖ్య పెంచాలని,పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు కస్తూరిబా స్కూళ్లలో సీట్లు రాక ప్రైవేట్ స్కూళ్లలో వేలకు,వేలు ఫీజులు కట్టలేక చదువును కొనసాగించలేక పోతున్నారని,కస్తూరిబా స్కూళ్లలో విద్యార్థులకు ఇంట్రెన్స్ టెస్ట్ లేకపోవడంతో కస్తూరిబా స్కూల్ యస్.ఓ. లు ,రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా వారికి ఇష్టం వచ్చినట్లు సీట్లను అమ్ముకోవడం జరుగుతుందని,స్కూల్ డెవలప్మెంట్ కోసంఖచ్చితముగా ఫండ్ ఇవ్వవలసిందేనని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని,వెంటనే డి.యి.ఓ గారు చర్యలు తీసుకొని కస్తూరిబా స్కూల్ లో అప్లై చేసుకున్న విద్యార్థులకు సీట్లను కేటాయించాలని ఆయన అన్నారు స్పందించిన నంద్యాల డి.యి.ఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యస్.ఓ లు అవినీతి అక్రమాలకు ఎవ్వరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని,కస్తూరిబా స్కూల్ యస్.ఓ లతో త్వరలోనే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి,వచ్చే విద్యా సంవత్సరనికి కచ్చితంగా సీట్లు పెంచే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఖాదర్ భాష, దివాకర్, సురేష్,చాంద్ బాషా,తులసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యుక్త వయసులో ఉన్న యువకుడికి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలోబైపాస్ సర్జరీ విజయవంతం

కర్నూల్ ప్రతినిధి జూన్ 24 విభారే న్యూస్ఆ యువకుడు ఒక ఆటో డ్రైవర్. వయసు 26 సంవత్సరాలు. 12 సంవత్సరాల నుంచి స్మోకింగ్ డ్రింకింగ్ అలవాటుంది. మరి ఆ రెండు అలవాట్లు ఉన్నాక అందరిని ప్రశాంతంగా ఉండనిస్తదా.. ఆరు నెలల నుంచి మెల్లగా ఛాతీలో నొప్పి రావడం మొదలైంది.. పరీక్షలు చేస్తే గుండెజబ్బు అని తెలిసింది.. ఆంజియోగ్రామ్ లో ఎల్ఈడి మెయిన్ రక్తనాళము బ్లాక్ అయినట్లు గుర్తించారు.. కానీ అది స్టంట్ వేయలేని చోట బ్లాక్ అయింది.. దానికి బైపాస్ సర్జరీ కంపల్సరీ.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు ఉుూ విభాగంలో ఈ సర్జరీ చేయాలని నిర్ణయించడం జరిగింది..అంత చిన్న వయసులో బైపాస్ సర్జరీ చేయాలి అంటే కొంత తడపడడం జరిగింది.. మామూలుగా బైపాస్ సర్జరీ అంటే వయసు అయిపోయిన వారికి 60 ఏళ్లు 70 ఏళ్ల వ్యక్తులకు చేయడం కామన్ గా చూస్తుంటాం.. ఇంత చిన్న వయసులో బైపాస్ సర్జరీ అనేది చాలా అరుదుగా చేయాల్సి వస్తుంది.. అతను ఆటో డ్రైవర్ కాబట్టి మనము అందరికీ చేసినట్టుగా చెస్ట్ బోన్ కట్ చేస్తే రెండేళ్ల వరకు బరువులు ఎత్తడానికి వీలు ఉండదు.. కావున అధునాతన మిడ్ క్యాబ్ పద్ధతి బైపాస్ చేయాలి అని నిశ్చయించాం.. అలా చేయడం వల్ల ఆపరేషన్ కొంచెం కష్టమైనా తర్వాత తొందరగా రికవరీ అవుతాడు తొందరగా పనికి వెళ్లడానికి వీలవుతుంది.. అబ్బాయి పరిస్థితి చూస్తే బైపాస్ చేద్దామని నిర్ణయించి మిడ్ క్యాబ్ పద్ధతిలో లీమా ఒఎంం రక్తనాళం తీసి ఒంఆకి బైపాస్ చేయడం జరిగింది. ఆపరేషన్ ఈజీగా అయిపోయింది తొందరగా రికవరీ అయ్యాడు మూడు రోజులకే నడవడం మొదలు పెట్టాడు.. ఈ ఓఎఆఅంః పద్ధతి లో చేయడం అనేది పెద్ద కార్పొరేట్ ఆసుపత్రిలోనే చేస్తారు.. అది ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం అనేది చాలా గొప్ప విషయం దీని ఖర్చు లక్షల్లో ఉంటది.. కానీ దీన్ని ఆరోగ్యశ్రీలోనే అతి తక్కువ ఖర్చులో ఉచితంగా చేశాము..ఇకనుంచి స్మోకింగ్, డ్రింకింగ్ మానేస్తాను.. బుద్ధిగా ఉంటాను అని నాకు ప్రమాణం చేయడం జరిగింది.. ఎందుకంటే అలవాట్లు కంటిన్యూ చేస్తే మిగతా రెండు రక్తనాళాలు బ్లాక్ అయితే మళ్ళా బైపాస్ చేయాలి అంటే చాలా కష్టం అయితది.. పెద్ద వయసు ఉన్న వారికే గుండె జబ్బులు వస్తాయి అనేది అపోహ మాత్రమే మారిపోయిన జీవన ప్రమాణాల దృష్ట్యా అలవాట్ల దృష్ట్యా యుక్త వయస్సులోనే ఇప్పుడు గుండె జబ్బులు వస్తున్నాయి.. స్మోకింగ్, ఆల్కహాల్, డయాబెటిస్, బిపి, ఎక్కువ కెలరీ డైట్ బిరియానీలు, బర్గర్లు, పిజ్జాలు ఇటువంటివన్నీ కూడా తీసుకోవడం వల్ల తొందరగా అథిరోస్క్లిరోసిస్ గుండెలో రక్తనాళాలు బ్లాక్ అయ్యే అవకాశం ఉంటుంది.. మరి పరిష్కారం ఎలా అంటే క్రమబద్ధమైన జీవితం గడుపుతూ మంచి అలవాట్లతో శరీరక వ్యాయామం చేస్తూ ఉంటే ఈ గుండె జబ్బుల బారి నుండి కాపాడబడతాం. చిన్న వయసులో ఉన్న వాళ్లకే కూడా గుండె జబ్బులు వస్తాయి అనేకి ఇది ఒక ఉదాహరణ. కావున మనమందరం జాగ్రత్తగా ఉండాలి..

## జిల్లా జట్టు చెస్ ఎంపిక పోటీలు

డాక్టర్ రవికృష్ణ. జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు

నంద్యాల మా ప్రతినిధి జూన్ 24 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా కేంద్రంలో శనివారం నాడు డాక్టర్ రవికృష్ణ చెస్ సంఘం అధ్యక్షులు ఓ ప్రకటనలో మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా ఓపెన్ మరియు మహిళల చెస్ జట్ల ఎంపిక పోటీలు నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తేదీన మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని తెలిపారు . కావున పోటీల్లో పాల్గొనే ఆసక్తిగల ఓపెన్ కేటగిరి క్రీడాకారులు ,మహిళా చెస్ క్రీడాకారులు పేర్లు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.:9010451585. కు ఫోన్ చేసి వివరాలు తెలుసు కోవాలని సూచించారు.

## స్పెషల్ టీమ్ ద్వారా చేయిస్తున్న పనులు పరిశీలన

రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్ నంద్యాల



నంద్యాల మా ప్రతినిధి జూన్ 24. విభారె న్యూస్ : స్థానిక పట్టణంలో శనివారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ.కలసి 17 వార్డు విశ్వనగర్ నందు స్పెషల్ శానిటేషన్ టీమ్ ద్వారా చేయిస్తున్న శానిటేషన్. డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల పై ఎక్కడ ఆలసత్వం ప్రదర్శించ వద్దని సూచించారు. కమిషనర్ వెంటహెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి.శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ.. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది ఉన్నారు

# రైతులకు కంది విత్తనాలు పంపిణీ

గడివేముల:- మండల పరిధిలోని పైబోగుల గ్రామ రైతులకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి హేమ సుందర్ రెడ్డి శనివారం చిరుధాన్యాల ప్రదర్శన క్షేత్రాల కింద వచ్చిన కంది ఎల్ ఆర్ జి-52 అనే రకం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓండుట్ల గ్రామం రైతు భరోసా కేంద్రంలో అవసరం నిమిత్తము కంది ఎల్.ఆర్.జి - 52 అనే రకము ఒక్కొక్క ప్యాకెట్ నాలుగు కేజీలు ఒక ఎకరానికి సరిపోతుందన్నారు .ఓండుట్ల పొలిమేర లో ఉన్న మంచాలకట్ట ,ఎల్ . కె .తాండ, పై పోగుల, వండుట్ల ఒక్కొక్క గ్రామానికి 25 ప్యాకెట్లు కేటాయించడం జరిగిందన్నారు. కంది విత్తనాలు కావలసిన రైతు సోదరులు ఆర్బికే లో సంప్రదించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులను కోరారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190